



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 131 - సోమవారం - 29 డిసెంబర్ 2025 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 13 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్

**- ముఖ్యమంత్రి చంద్రబాబు**

**- అయోధ్య శ్రీరాముడి ని దర్శించుకున్న సీఎం**

**అయోధ్య, డిసెంబర్ 28 :-** సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంచి పరిపాలనను రామరాజ్యంతోనే పోల్చుకుంటామని అన్నారు. ఆదివారం అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అత్యుత్తమ పాలనకు రాముడి పాలనే కొలమానంగా తీసుకుంటామని అన్నారు. అయోధ్యలో నిర్మించిన రామమందిరం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఎన్నో వివాదాల అనంతరం ఆలయం నిర్మితమై దేశ ప్రజల కల సాకారమైందన్నారు. భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారిందని అన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగీ ఆదిత్య నాథ్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు.

దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సాంకేతికంగా ముందుడుగు వేస్తున్న భారత్‌ను ఎవరూ నిలువరించలేరని స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్‌లు కూడా కీలక పాత్ర పోషించాలని అన్నారు. శ్రీ రాముడి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో స్పందించారు. 'శ్రీ రాముడు పాటించిన విలువలు కాలానికి అతీతంగా ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటాయి. రాముడు పాటించిన విలువలు సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## కేంద్ర ఆర్థిక మంత్రితో

# సీఎం భేటీ

### గన్నవరం విమానాశ్రయంలో పలు కీలక అంశాలపై చర్చ



**గన్నవరం (మనసులో మాట) :** గన్నవరం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా సమావేశం పలు కీలక అంశాలపై ఇరువురు నేతల మధ్య చర్చ మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావును పరామర్శించిన సీఎం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆదివారం నాడు సమావేశమయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించుకుని ఢిల్లీకి తిరిగి వెళుతున్న సందర్భంగా, గన్నవరం విమానాశ్రయంలో నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్రం నుంచి అందాల్సిన సహకారం వంటి విషయాలు వారి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. సుమారు కొద్దిసేపు సాగిన ఈ భేటీలో పలువురు రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు.. కృష్ణా జిల్లా పెద్దఅవుటపల్లిలోని మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు నివాసానికి వెళ్లారు. ఇటీవల కంభంపాటి మాతృమూర్తి వెంకటనరసమ్మ మరణించిన నేపథ్యంలో, రామ్మోహన్ రావును, ఆయన కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటనరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్


**- హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్న బీఆర్ఎస్ అధినేత**

**- పాలమూరు-రంగారెడ్డి పథకంపై పోరాటానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు**

**- ప్రభుత్వ ఎజెండాను బట్టి వ్యూహం రచించాలని పార్టీ నేతలకు సూచన**

**హైదరాబాద్ (మనసులో మాట), డిసెంబరు 28:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరుకానున్నారు. నేటి నుంచి జరగనున్న ఈ సమావేశాలకు తాను హాజరవుతున్నట్లు పార్టీ నేతలతో కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని నంది నగర్ నివాసానికి చేరుకున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ అనుసరించాల్సిన


మిగతా 2

## సైనిక చర్య తప్పదు

**- ఉక్రెయిన్ కు పుతిన్ హెచ్చరిక**

**రష్యా :** ఉక్రెయిన్ కు రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర హెచ్చరిక చేశారు. ఉక్రెయిన్ పాలకులకు శాంతి విధానంలో సమస్య పరిష్కరించుకోవడం ఇష్టం లేదన్నారు పుతిన్. ఒక వేళ దౌత్యం విఫలమైతే.. ప్రత్యేక సైనిక చర్య తప్పదని హెచ్చరించారు. తమ లక్ష్యాలన్నింటినీ బలప్రయోగం ద్వారా సాధిస్తామన్నారు పుతిన్. పుతిన్ ఈ హెచ్చరికలు చేస్తున్న సమయంలో.. రష్యా దళాలు ఉక్రెయిన్‌పై కనీవినీ ఎరుగని రీతిలో దాడులకు తెగబడ్డాయి. ఈ దాడుల్లో సుమారు 500 డ్రోన్లు, 40 క్షిపణులను రష్యా


మిగతా 2


## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు

# రంగం సిద్ధం..!




**- మున్సిపల్ ఎన్నికలకు సమీపిస్తున్న గడువు..**

**- 2026 ఫిబ్రవరిలో నిర్వహించేందుకు కసరత్తు..**

**- ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి**

**తెలంగాణ (మనసులో మాట), డిసెంబరు 28:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. న్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెట్టుకుంటుండగా, ఎన్నికల సంఘం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల స్థితి, స్థానిక సమస్యలే ప్రధాన అజెండాగా మారనున్న నేపథ్యంలో, అధికార పార్టీ తన పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా, ప్రతిపక్షాలు ప్రభుత్వ లోపాలు ఎత్తిచూపేందుకు సిద్ధమవుతున్నాయి. మరోవైపు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల సంఘం వేగవంతం చేస్తుండటంతో, పట్టణ రాజకీయ వాతావరణం క్రమంగా


మిగతా 2




## పాక్-అమెరికా మధ్య బలపడుతున్న వాణిజ్య బంధం

రేర్ ఎర్త్ మినరల్స్ విషయంలో ఇటీవల చైనా షాకివ్వడంతో.. అమెరికాకు వాటి విలువ తెలిసొచ్చింది. దీంతో రేర్ ఎర్త్ మినరల్స్ కోసం అన్వేషణ ముమ్మరం చేసింది. దీనిలో భాగంగా తన పెట్ లా ఉంటూ వస్తున్న పాకిస్తాన్ లో .. రేర్ ఎర్త్ మినరల్స్ నిల్వలు ఉన్న విషయాన్ని గుర్తించిన అమెరికా.. ఇప్పుడు వాటిని తవ్వితీయడంతో పాక్ తో కలిసి పనిచేసేందుకు తహతహలాడుతోంది. ఇప్పటికే అమెరికాతో తన బంధం బలోపేతం చేసుకోవాలని పాక్ భావిస్తుండడంతో.. అందివచ్చిన అవకాశాన్ని వాషింగ్టన్ వాడుకోవాలని ప్రయత్నిస్తోంది. అమెరికా-పాకిస్థాన్ వాణిజ్య బంధం మరింత బలపడుతోంది. ఈ క్రమంలో అమెరికా తన లోకోమోటివ్ రైళ్లను పాక్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేపట్టినట్లు తెలుస్తోంది. దీంతోపాటు పాకిస్థాన్‌లో అరుదైన ఖనిజాల అన్వేషణకు కూడా సమష్టిగా కృషి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని పాక్ పత్రిక ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ తన కథనంలో పేర్కొంది.



## జంతుబలి సంస్కృతి టీడీపీ నేతలదే

**- పేర్ని నాని విమర్శ**


మిగతా 2


# మహిళా క్రికెటర్ల జోరు

- ▸▸ శ్రీలంకతో నాలుగో టీ20లో టీమిండియా ఘన విజయం
- ▸▸ 30 పరుగుల తేడాతో గెలుపొందిన భారత మహిళల జట్టు
- ▸▸ అర్ధ సెంచరీలతో చెలరేగిన స్మృతి మంధాన, షఫాలీ వర్మ
- ▸▸ రికార్డు స్కోరు సాధించిన టీమిండియా
- ▸▸ ఛేదనలో కెప్టెన్ చమరి అటపట్టు పోరాడినా లంకకు తప్పని ఓటమి



**తిరువనంతపురం (మనసులో మాట), డిసెంబరు 28:** శ్రీలంక మహిళల జట్టుతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తిరువనంతపురం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా నిర్దేశించిన 222 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో లంక జట్టు విఫలమైంది. ఐదు టీ20 మ్యాచ్ ల ఈ సిరీస్ ను ఇప్పటికే 3-0తో చేజిక్కించుకున్న భారత్... తాజా విజయంతో తన ఆధిక్యాన్ని 4-0కి పెంచుకుంది.

భారీ లక్ష్య ఛేదనలో శ్రీలంక జట్టు దీటుగానే బదులిచ్చింది. కెప్టెన్ చమరి అటపట్టు (37 బంతుల్లో 52), హసిని పెరీరా (20 బంతుల్లో 33) మెరుపులతో మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే, కీలక దశలో వికెట్లు కోల్పోవడంతో లంక లక్ష్యానికి దూరమైంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 191 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లలో వైష్ణవి శర్మ,


మిగతా 2


## శబరిమల ఆలయం మూసివేత..

# రీఓపెన్ ఎప్పుడంటే?

**శబరిమల (మనసులో మాట), డిసెంబరు 28:** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో పవిత్ర మండల పూజ పూర్తయింది. శనివారం రాత్రి 10 గంటలకు హరివరాసనం పాడిన తర్వాత మండల పూజా కాలం ముగింపును సూచిస్తూ గుడిని మూసివేసినట్లు ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు తెలిపింది. అలాగే మకరవిళక్కు పండుగ కోసం ఈ నెల 30వ తేదిన సాయంత్రం 5గంటలకు ఆలయం తెరుస్తామని చెప్పింది. మరోవైపు ఇప్పటిదాకా 30 లక్షల మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. 333 కోట్ల ఆదాయం ఇప్పటివరకు వచ్చినట్లు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఎలమంచిలి వద్ద ప్రమాదం

## విశాఖ నుంచి ప్రధాన రైళ్ల రాకపోకల పై రైల్వే కీలక నిర్ణయం..!!



**విశాఖ (మనసులో మాట), డిసెంబరు 28:** విశాఖ సమీపంలో ఎర్నాకులం ఎక్స్ ప్రెస్ ప్రమాదానికి గురైంది. విశాఖ జిల్లా దువ్వాడ మీదుగా ఎర్నాకుళం వెళ్లే టాటా–ఎర్నాకుళం(18189) ఎక్స్‌ప్రెస్ ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత 1.30 గంటల సమయంలో అగ్నిప్రమాదానికి గురైంది. రైలులోని ప్యాంట్రీ కారును ఆనుకుని ఉన్న బీ1, ఎం2 ఏసీ బోగీల్లో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను ఆర్పడానికి శ్రమించారు. కాగా, ఈ ప్రమాదం కారణంగా విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్ల పై రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.

టాటా–ఎర్నాకుళం(18189) ఎక్స్‌ప్రెస్ అగ్ని ప్రమాదానికి గురైంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను ఆర్పడానికి శ్రమించారు. రెండు బోగీల్లోని ప్రయాణికుల సామగ్రి మొత్తం కాలిపోయింది. అనంతరం ప్రమాదంపై రైల్వే ఉన్నతాధికారులు స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. హుటాహుటిన అంబులెన్స్‌లను ప్రమాద స్థలానికి రప్పించారు. చలిలో సుమారు 2,000 వేల మంది ప్రయాణికులు స్టేషన్‌లో పడిగాపులు పడ్డారు. ఈ నేపథ్యంలో విశాఖ–విజయవాడ మార్గంలో రైళ్లన్నీ నిలుపుదల చేశారు. అర్ధరాత్రి 3.30 గంటలు దాటిన తర్వాత రైల్వే అధికారులు కాలిపోయిన రెండు బోగీలను తొలగించి, ఆయా బోగీల్లోని ప్రయాణికులను మిగతా బోగీల్లో సర్దుబాటు చేసి రైలును పంపించడానికి ఏర్పాట్లు చేశారు. అయితే %దీ%1 బోగీలో ఒకరు సజీవ దహనమైనట్లు అధికారులు తెలిపారు. మృతుడిని విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్(70)గా గుర్తించారు. మరోవైపు రెండు బోగీల్లోని ప్రయాణికులను సామర్లకోట స్టేషన్‌కు 3 ఆర్టీసీ బస్సుల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.

కాగా, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలు చూసుకోవాలని సూచించారు. రిజర్వేషన్ పాసింజర్ లు మాత్రమే ఎలమంచిలి రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణం చేయాలని ప్రకటించారు. 17479 (పూరి–%తిూ%), ట్రైన్ నెంబర్ 18045 (ఎస్‌హెచ్ఎం–%జన్ల%) ట్రైన్ నెంబర్ 12805 (విశాఖపట్నం–%శ్రూ×%), ట్రైన్ నెంబర్ 17240 (విశాఖపట్నం–గుంటూరు) రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఉదయ్ ఎక్స్ ప్రెస్, విశాఖ- లింగంపల్లి జన్మభూమి, విశాఖ- గుంటూరు సింహాద్రి మూడు గంటలకు పైగా ఆలస్యమయ్యాయి. విశాఖ కు రావాల్సిన గోదావరి, హౌరా ఎక్స్ ప్రెస్ లు ఆలస్యంగా చేరుకుంటున్నాయి. ఆ మార్గంలో రైళ్ల రాకపోకల పైన సమాచారం అందించేందుకు రైల్వే అధికారులు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసారు.

## సైనిక చర్య తప్పదు

మొదటి పేజి తరువాయి... ప్రయోగించింది. ఈ భీకర దాడిలో ఒకరు మృతి చెందగా, 27 మంది గాయపడ్డారు. రష్యాకు యుద్ధం ఆపే ఉద్దేశం లేదనడానికి ఈ 10 గంటల విధ్వంసమే నిదర్శనమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న ఈ యుద్ధానికి ముగింపు పలికే మార్గాలను వెతకడానికి జెలెన్‌స్కీ నేడు అమెరికాలో డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఫ్లోరిడాలో జరగనున్న ఈ సమావేశంలో భద్రతా హామీలు, వివాదాస్పద ప్రాంతాలపై చర్చించనున్నారు. ట్రంప్‌తో భేటీకి ముందు కెనడా చేరుకున్న జెలెన్‌స్కీ శాంతి స్థాపన కోసం తాము చేస్తున్న ప్రయత్నాలకు రష్యా అడ్డుతగులుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉక్రెయిన్‌పై రష్యా జరుపుతున్న దాడులను కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ఆయన 'అమానవీయమైనవి'గా అభివర్ణించారు. శాంతి స్థాపన జరగాలంటే రష్యా సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ఉక్రెయిన్ పునర్నిర్మాణం కోసం కెనడా ప్రభుత్వం 2.5 బిలియన్ కెనడియన్ డాలర్ల (సుమారు 1.82 బిలియన్ యూఎస్ డాలర్లు) భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.

# మహిళా క్రికెటర్ల జోరు



మొదటి పేజి తరువాయి... అరుంధతి రెడ్డి చెరో రెండు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా పరుగుల సునామీ సృష్టించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (48 బంతుల్లో 80), షఫాలీ వర్మ (46 బంతుల్లో 79) ఆకాశమే హద్దుగా చెలరేగారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు ఏకంగా 162 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి జట్టు భారీ స్కోరుకు బలమైన పునాది వేశారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వికెట్ కీపర్ రిచా ఘోష్ (16 బంతుల్లో 40 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. దీంతో భారత జట్టు 20 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి 221 పరుగులతో రికార్డు స్కోరు సాధించింది. అంతర్జాతీయ టీ20 క్రికెట్లో భారత మహిళల జట్టుకు ఇదే అత్యధిక స్కోరు. ఇరు జట్ల మధ్య చివరిదైన ఐదో టీ20 మ్యాచ్ తిరువనంతపురంలోనే ఈ నెల 30న జరగనుంది

# నూతన అధ్యక్షుడిగా సురేశ్ బాబు ఎన్నిక

- తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' ఘన విజయం
- మొత్తం 44 ఈసీ స్థానాల్లో 28 కైవసం చేసుకున్న ప్రోగ్రెసివ్ ప్యానెల్
- సి. కళ్యాణ్ నేతృత్వంలోని 'మన ప్యానెల్'కు 15 స్థానాలు

**హైదరాబాద్ (మనసులో మాట):** తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి (తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 2025-27 సంవత్సర కాలానికి జరిగిన ఎన్నికల్లో ప్రముఖ నిర్మాత డి. సురేశ్ బాబు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అగ్ర నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారి మద్దతుతో బరిలోకి దిగిన 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. నిర్మాతలు సి. కల్యాణ్, టి. ప్రసన్న కుమార్, చదలవాడ శ్రీనివాసరావు బలపరిచిన 'మన ప్యానెల్'పై... 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించింది.

హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్‌లో ఉన్న ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి సాయంత్రానికి తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 44 ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) స్థానాలకు గాను, 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' ఏకంగా 28 స్థానాలను కైవసం చేసుకుని ఛాంబర్‌పై పట్టు సాధించింది. 'మన ప్యానెల్' 15 స్థానాలతో సరిపెట్టుకుంది. డిస్ట్రిబ్యూషన్ సెక్టార్‌లో ఒక స్థానం టైగా నిలిచింది.

ప్రోగ్రెసివ్ ప్యానెల్ మెజారిటీ సాధించడంతో కీలక పదవులన్నీ ఆ ప్యానెల్ సభ్యులకే దక్కాయి. వైస్





ప్రెసిడెంట్‌గా నాగవంశీ, సెక్రటరీగా అశోక్ కుమార్, ట్రెజరర్‌గా ముత్యాల రాందాస్ ఎన్నికయ్యారు. డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ వైస్ ప్రెసిడెంట్‌గా భరత్ చౌదరి, స్టూడియో సెక్టార్ వైస్ ప్రెసిడెంట్‌గా కిరణ్ బాధ్యతలు చేపట్టనున్నారు.

విభాగాల వారీగా చూస్తే, ఎగ్జిబిటర్స్ సెక్టార్‌లో 'ప్రోగ్రెసివ్ ప్యానెల్' పూర్తి ఆధిపత్యం చూపింది. ఈ విభాగంలోని 16 స్థానాలకు గాను 14 స్థానాలను గెలుచుకుంది. అయితే, ప్రొడ్యూసర్స్ సెక్టార్‌లో మాత్రం 'మన ప్యానెల్' 7 స్థానాలు గెలుచుకుని పైచేయి సాధించగా, ప్రోగ్రెసివ్ ప్యానెల్‌కు 5 స్థానాలు దక్కాయి.

తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, స్టూడియో యజమానులతో కలిపి మొత్తం 3,355 మంది సభ్యులు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కొత్త కార్యవర్గం 2027 జులై వరకు బాధ్యతల్లో కొనసాగుతుంది.

# తిరుమలలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు




**తిరుమల (మనసులో మాట):** వైకుంఠ ద్వార దర్శనం పురస్కరించుకుని పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టామన్న ఎస్పీ సుబ్బారాయుడు

డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతాయని వెల్లడి

ప్రతిరోజూ 60 వేల టోకెన్ల చొప్పున దర్శనాల కేటాయింపు జరిగిందన్న ఎస్పీ

వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని తిరుమలలో భక్తుల భద్రత కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు.

డిసెంబర్ 30, 2025న వైకుంఠ ఏకాదశి, జనవరి 8, 2026న వైకుంఠ ద్వాదశి పర్వదినాల నేపథ్యంలో మొత్తం 10 రోజుల పాటు (డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు) వైకుంఠ ద్వార దర్శనం కొనసాగుతుందని ఎస్పీ వెల్లడించారు. ఈ కాలంలో తిరుమల అంతటా పటిష్ఠమైన పోలీసు బందోబస్తు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

సుమారు 2 వేల మంది పోలీసు సిబ్బందితో తిరుమలలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1 తేదీల్లో టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో సుమారు 25 లక్షల మంది భక్తులు దర్శన టోకెన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రతిరోజూ 60 వేల టోకెన్ల చొప్పున దర్శనాల కేటాయింపు జరిగిందన్నారు. భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, క్యూలైన్ నిర్వహణ, సీసీటీవీ నిఘా వంటి ఏర్పాట్లను ముందుగానే అమలు చేస్తున్నట్లు చెప్పారు.

టీటీడీ అధికారులతో సమన్వయం చేసుకుని విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు పలు సూచనలు చేస్తూ, దర్శన సమయంలో క్రమశిక్షణ పాటిస్తూ, శాంతియుతంగా వ్యవహరించాలని, పోలీసు సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. పిల్లలు, వృద్ధులు, విలువైన ఆభరణాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### జంతుబలి సంస్కృతి

# టీడీపీ నేతలదే

## - పేర్ని నాని విమర్శ

- జగన్ ఫ్లెక్సీల వద్ద జంతుబలులు
- వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు
- తీవ్రంగా స్పందించిన పేర్ని నాని
- గతంలో బాలయ్య సినిమాలు, బాబు పుట్టినరోజుకు ఇలా చేయలేదా అని ప్రశ్న

**తాడేపల్లి (మనసులో మాట), డిసెంబరు 28:** రాష్ట్రంలో ఫ్లెక్సీల వద్ద జంతుబలులు ఇచ్చి రక్తతర్పణాలు చేసే సంస్కృతిని ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, వైసీపీపై తప్పుడు ప్రచారం చేస్తూ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు.

జగన్ పుట్టినరోజు సందర్భంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఫ్లెక్సీల వద్ద జంతుబలి ఇచ్చారనే ఆరోపణలతో వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేయడంపై పేర్ని నాని ఆదివారం స్పందించారు. "గతంలో బాలకృష్ణ సినిమా విడుదలైనప్పుడు, చంద్రబాబు పుట్టినరోజున టీడీపీ కార్యకర్తలు జంతుబలులు ఇవ్వలేదా? అప్పుడు ఈ చట్టాలు గుర్తుకు రాలేదా?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేయడం రాజకీయ కక్ష సాధింపు కాదా అని నిలదీశారు.

వైసీపీ హింసను ప్రేరేపిస్తోందని, భయాందోళనలు సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత చేసిన వ్యాఖ్యలను నాని ఖండించారు. అరెస్టయిన కార్యకర్తలను నేరస్తుల్లా రోడ్లపై ఊరేగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

"జంతుబలి ఇవ్వడం నిజంగా చట్టవిరుద్ధమైతే, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ దేవతల జాతరల్లో జరిగే బలులను కూడా ప్రభుత్వం నిషేధించగలదా? లేక ఈ చట్టం కేవలం వైసీపీకి మాత్రమే వర్తిస్తుందా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తూర్పు గోదావరి, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఇటీవల జరిగిన ఈ ఘటనలకు సంబంధించి పోలీసులు మొత్తం 14 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్

మొదటి పేజి తరువాయి... వ్యూహాలపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఏ ఎజెండాతో ముందుకు వస్తుందో గమనించి, దానికి అనుగుణంగా దీటుగా స్పందించాలని సూచించారు. ముఖ్యంగా పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై అసెంబ్లీ లోపల, బయట బలమైన పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కాగా, అసెంబ్లీ సమావేశాల కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు రావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతేస్థాయిలో బదులిచ్చారు. ఈ మాటల యుద్ధం తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ సమావేశాలు కావడంతో ఇవి అత్యంత ఆసక్తికరంగా మారాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడీ చర్చలు, ఆరోపణలతో సభ దద్దరిల్లనుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## సైనిక చర్య తప్పదు

మొదటి పేజి తరువాయి... ప్రయోగించింది. ఈ భీకర దాడిలో ఒకరు మృతి చెందగా, 27 మంది గాయపడ్డారు. రష్యాకు యుద్ధం ఆపే ఉద్దేశం లేదనడానికి ఈ 10 గంటల విధ్వంసమే నిదర్శనమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న ఈ యుద్ధానికి ముగింపు పలికే మార్గాలను వెతకడానికి జెలెన్‌స్కీ నేడు అమెరికాలో డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఫ్లోరిడాలో జరగనున్న ఈ సమావేశంలో భద్రతా హామీలు, వివాదాస్పద ప్రాంతాలపై చర్చించనున్నారు. ట్రంప్‌తో భేటీకి ముందు కెనడా చేరుకున్న జెలెన్‌స్కీ శాంతి స్థాపన కోసం తాము చేస్తున్న ప్రయత్నాలకు రష్యా అడ్డుతగులుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా జరుపుతున్న దాడులను కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ఆయన 'అమానవీయమైనవి'గా అభివర్ణించారు. శాంతి స్థాపన జరగాలంటే రష్యా సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ఉక్రెయిన్ పునర్నిర్మాణం కోసం కెనడా ప్రభుత్వం 2.5 బిలియన్ కెనడియన్ డాలర్ల (సుమారు 1.82 బిలియన్ యూఎస్ డాలర్లు) భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.

### తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు

# రంగం సిద్ధం..!

మొదటి పేజి తరువాయి... వేడెక్కుతోంది. పట్టణ పాలనపై ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే ఈ పోరు, అధికార–ప్రతిపక్షాలకు ప్రతిష్ఠాత్మకంగా మారనుంది.

**ఫిబ్రవరిలోనే...**

2026 ఫిుబ్రుమురిలో ఎన్నికులు నిర్వుహియిచేయిదుుకు ప్రుభుత్వం కసురుత్తు చేుస్తోయిది. ఇప్పుటికే గ్రామ పయిచాయుతీ ఎన్నికులును పూర్తి చేుసిన ప్రుభుత్వం, ఇప్పుడు ముున్సిుపాులిుటీులు , ముున్సిుపుల్ కాుర్పొురేుషున్లులో ఎన్నిుకులు నిర్వుహియిచేయిదుుకు రంగం సిుద్ధం చేుస్తోయిది. ఫిుబ్రుమురి మొుదుటి వాురయిలోునే ఈ ఎన్నికల ప్రుక్రియును ప్రాురయిభియిచి ఆ నెలాఖురులోుగా పూుర్తి చేుయాులుని ప్రుభుత్వం యోుచిుస్తోయిది. రాుష్ట్రయిలోుని మొుజాురిుటీ ముున్సిుపాులిుటీల గడువు 2025 జనుమురి 26తో ముుగిుసిుయిది. పాత పాలక వర్గాల గడువు ముుగిుసిన వెుయిటునే ప్రుత్యేక అధిుకాురుల పాలన మిుధియిచాురు. ఇప్పుటికే ఏడాుది అవుుతుున్నయిదున సాుధ్యుమైునంత త్వురుగా ప్రుజాుస్వాుమ్య పద్ధుతిలో కొుత్త పాలక మయిదుళ్లును ఎన్నుకోుహాులుని ముుఖ్యుమయిత్రి రేువయిత్ రెడ్డి భాుమిుస్తున్నాురు. ఈ మేురకు రాుష్ట్ర ఎన్నిుకల సంఘం ఓటుర్ల జాుబితా రూుపుకుల్పన, వాుర్డుల వాురీగా మిుభుజన ప్రుక్రియుపై ఇప్పుటికే దృుష్టి సాురియిచియిది. ముున్సిపుల్ ఎన్నుకులుకు ప్రుధాన అడ్డయికుగా మాురిన బీసీ రిుజుర్వేుషున్ల అయిశయిపై ప్రుభుత్వం ఎటూ తేుల్చుకోులేుకుపోుతోయిది. కోుర్టులో ఉన్నయిదున అధుకాురికయిగా రిుజుర్వేుషున్లు ఇవ్వుడం సాుధ్యం కాదు కాుబట్టి.. పాుర్టీ పరయిగా రిుజుర్వేుషున్లు ఇచ్చి ఎన్నుకులుకు మెళ్లాులనుకుయిటున్నాురు. జనుమురి మధ్యులో సయిక్రాయితి పండగ ముుగిుసిన వెుయిటునే ముున్సిపుల్ ఎన్నికల నోటిుఫికేుషున్ మిుడుుదులుయ్యే అముకాుశం ఉంది. ఫిుబ్రుమురిలో మూడు మిుడుతుల్లో పోలిుయిగ్ నిుర్వుహియిచేులా ఎన్నికల సంఘం ప్రుణాుళికులు సిుద్ధం చేుస్తోయిది. మాుర్చిులో మిుద్యాుర్థులుకు వాుర్షిక పరీక్షులు ఉుయిటాుయున్న ఉద్దేుశయితో, ఫిుబ్రుమురి నెలాఖురుకుల్లా ఎన్నుకల ప్రుక్రియును క్లోుజ్ చేుయాులుని ప్రుభుత్వం అధుకాురులును ఆదేుశియిచియిది.

**కాంగ్రెస్ కు అగ్ని పరీక్ష**

ఈ ముున్సిుపుల్ ఎన్నుకులు అధికార కాయిగ్రెస్ పాుర్టీుకి అగ్నుపురీక్షుగా మాురునున్నాయి. గ్రాుమాుల్లో తాము పట్టు నిరూుపియిచుకున్నాుముని కాయిగ్రెుస్ భాుమిుస్తోయిది. పట్టుణాుల్లోునూ తమదే పట్టు అని అనుకుయిటున్నాురు. బీుఆర్ఎుస్ , బీుజేపీ తమ సత్తా చాుటేయిదుుకు సిద్ధుమవుుతున్నాయి.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 29 డిసెంబర్ 2025


## అరకులోయ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ

# ఆవిర్భావదినోత్సవ వేడుకలు



**అరకులోయ, డిసెంబర్ 28 (మనసులో మాట):** అరకులోయ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 సంవత్సరం పూర్తిచేసుకుని 141వ వసంతానికిఅడుగుపెట్టిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచి పెంటశాంతకుమారిఆధ్వర్యంలోఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలతో భారత జాతీయకాంగ్రెస్ పార్టీ జెండానుఆవిష్కరించి సంబరాలు చేసుకొన్నారు.ఈ సందర్భంగా పాచిపెంట శాంతకుమారి మాట్లాడుతూ భారత దేశ మరియు గిరిజన ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.బ్రిటిష్ వారి చెర నుండి విముక్తి పొందడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్రం సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ అని ప్రజలకు ఆమెగుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ టి సోమేశ్వర రావు, పి చిన్నస్వామి, ఏం ప్రేమ్ కుమార్, జి మంగు. ఎస్ బంగారురాజు, కే ప్రవీణ్. ఎస్ భగత్ రామ్, కె రఘురాం, చిట్టం నాయక్ బల్ బదర్, శెట్టి ప్రభాకర్, బురిడీ దుక్కు గొల్లూరి పద్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ శ్రేణులు మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంకే వల్లపురం గంగు నాయుడు కొండమ్మ జ్ఞాపకార్థం

# షెడ్ నిర్మాణానికి 20,000

**వి మాడుగుల డిసెంబర్ 18 (మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా విమాడుగుల మండలం యం కోడూరు శ్రీ మోదకొండమ్మ తల్లి కోర్కెలు తీర్చే ఆరాధ్యదైవం అయినటువంటి అమ్మవారికి ఎం.కె వల్లపురం గ్రామకాపురస్తులు క్రీస్తు శేషులు కారణం గంగనాయుడు మరియు కొండమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి యొక్క కుమారుడు కర్ణం రాము వెంకట్ లక్ష్మి దంపతులు ఆలయ అభివృద్ధిలో భాగంగా వంట సామాగ్రి ఉంచుకొనుటకు షెడ్డు నిర్మించడం జరుగుతుంది. ఈ సెడ్డ నిర్మాణం కొరకు 20000 రూపాయలు ఆల కమిటీ చైర్మన్ మరియు సర్పంచ్ అయినటువంటి గొల్లవిల్లి సంజీవ్ రావు ఇవ్వడం జరిగింది, కార్యక్రమంలో ఎంపీటీసీ ముమ్మిన రమణబాబు అలాగే ఆలయ ప్రధాన అర్చకులు భారతీయ శ్రీనివాస్ శర్మ ,సేనాపతి గణేష్, శ్రీ రా అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు

# 50 శాతం రాయితీపై సమీకృత మిశ్రమ దాణా



**కోటవురట్ల (మనసులో మాట) డిసెంబర్ 28:** కోటవురట్ల మండలంలో పాడి రైతులకు 50% రాయితీపై సమీకృత మిశ్రమ దాణా పంపిణీ చేస్తున్నట్లు స్థానిక పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. మండలానికి 12.5 టన్నుల దాణా వచ్చిందన్నారు. పశుగ్రాసంతో పాటు పాడి పశువులకు దాణా ఇస్తే పాల దిగుబడి పెరుగుతుందన్నారు. ఇందులో పోషకాలు ఎక్కువగా ఉండడంతో పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పాడి రైతులు పశుపోషణలో మెళుకువలు పాటించాలని సూచించారు. అధిక పాల దిగుబడికి మేలు జాతి అయిన పశువులను రైతులు ఎంపిక చేసుకోవాలన్నారు. పశువులకు రోగాలు సోకితే సకాలంలో గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు. పశుపోషణలో తగిన సూచనలు సలహాలు పాడి రైతులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవం

**నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 28, ( మనసులో మాట)** : భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రానికి పూర్వము, స్వాతంత్రానంతరము దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. 1885 డిసెంబర్ 28న స్థాపితమైన కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ సామ్రాజ్యంలో ఉద్భవించిన మొదటి ఆధునిక జాతీయ వాద పార్టీ అని ఆయన అన్నారు. స్వాతంత్రం తరువాత ఎన్ని రాజకీయ పార్టీలు పుట్టినా, మహోన్నతమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి సాటి రావని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నంగిన వెంకటరమణ, జిల్లా కార్యదర్శి సిద్ధ, పార్టీ కార్యవర్గ సభ్యులు ముత్యాల శివ, అధికారి చిన్నిలు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పర్యటక అభివృద్ధికి

# రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### తాటిపూడి రిజర్వాయర్ లో రెండో దశ బోట్ షికార్ కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### జిల్లాలో పర్యాటకులు తాటిపూడి రిజర్వాయర్ బోర్డ్ షికారు కార్యక్రమం ఆస్వాదించాలి





**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 28:** విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గ గంట్యాడ మండలంలోని తాటిపూడి రిజర్వాయర్ లో వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోటు షికారు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పది బోట్లను, రెండు టూరిజం స్థళ్ళను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. గత కొంతకాలంగా తాటిపూడి రిజర్వాయర్ లో వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ఆధ్వర్యంలో బోట్ షికారు కార్యక్రమాలు జరుగుతున్న విషయం వితమే. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు రెండవ దశ బోటు షికారు పనులకు ఆ సంస్థ చేపట్టింది. ఇందులో భాగంగా 19 సీట్లతో కూడిన వాటర్ ట్యాక్సీ, ఆరు సీట్లతో కూడిన స్పీడ్ బోట్, 12 సీట్లతో కూడిన గల్ఫ్ బ్రిడ్జ్ బోట్, 6 సీట్లతో కూడిన వర్లాండో బోట్, రెండు సీట్లతో కూడిన ఓషన్ కయాక్ బోట్లు నాలుగు, రెండు స్వీట్ తో కూడిన వాటర్ రిక్షాలను రెండిరటి ద్వారా బోటు శిఖారు కార్యక్రమాలు ఈ రోజు నుంచి ప్రారంభం అయ్యాయి. వీటి ప్రారంభోత్సవ అనంతరం రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక అభివ ృద్ధికి పెద్దపీట వేస్తుందని, అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాన్ని ఇచ్చి, ఉపాధి అవకాశాలను పెంచే రంగాలలో పర్యాటక రంగం మొదటిదని, ఆ రంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా తాటిపూడి రిజర్వాయర్ లో బోట్ షికార్ కార్యక్రమాలకు తమ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. ఈ రిజర్వాయర్ లో బోట్ షికారు కార్యక్రమాలు ప్రారంభించడం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆహ్లాదాన్ని, వినోదాన్ని పంచడమే కాకుండా, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని ఆయన తెలియజేశారు. జిల్లాలో ప ర్యా ట కు ల ను ఆకర్షించేందుకు ఉన్న అ వ కా శా ల లో తా టి పూ డి రిజర్వాయర్ బోట్ షికారు కార్యక్రమాలు ప్రధమమైనవని, వీటిని జిల్లాలోని పర్యాటకులు వినియోగించుకుని తమ కుటుంబాలతో సహా ఆహ్లాదమైన వాతావరణంలో వినోదాన్ని ఆస్వాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాటిపూడి రిజర్వాయర్ సాగునీటి సంఘం అధ్యక్షుడు, పలువురు పర్యట శాఖ అధికారులు, వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్న చొరవతో చిన్నారికి వినికిడి శక్తి



**నర్సీపట్నం ,డిసెంబర్ 28 (మనసులో మాట)..** పుట్టుకతోనే మూగ, చెవుడు సమస్యలతో బాధపడుతున్న నిరుపేద బాలుడికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపరేషన్ జరిగి, ఆ చిన్నారికి కొత్త జీవితం లభించింది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకు బాలుడి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన ఎల్లేటి యానిష్ (6) అనే బాలుడు పుట్టుకతోనే మూగ, చెవుడు లోపంతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో ఆపరేషన్ చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.5.30లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో యానిష్కు కాంక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. ఆపరేషన్ అనంతరం బాలుడు కోలుకోవడంతో యానిష్ కుటుంబ సభ్యులు స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య రక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. చిన్నారి యానిష్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్ జరిగి, వినికిడి శక్తి రావడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. నిరుపేదలకు అత్యవసర వైద్య సేవల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా పనిచేస్తోంది. నియోజకవర్గంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఎవరికైనా ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పీకర్ భరోసా ఇచ్చారు. చిన్నారి యానిష్ ఆరోగ్యంగా ఎదగాలని స్పీకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, చెట్టుపల్లి టీడీపీ నాయకులు రాజారావు, సూరిబాబు, సంతోష్, గోవింద్, సతీష్ పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలకు విశాఖకు కదలిరండి

### మునగపాకలో మహాసభల ప్రచారం - సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు పిలుపు




**మునగపాక, డిసెంబర్ 28, మనసులో మాట..** సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా మునగపాకలో అంగన్వాడీ, ఇతర కార్మికులతో విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి చారిత్రాత్మక అఖిలభారత మహాసభల సందర్భంగా విశాఖపట్నంలో ఈనెల 31న మహాసభలు ప్రారంభం అవుతున్నాయని, జనవరి 4న కార్మిక ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. యావన్మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కార్మికుల సమస్యలపై అకుంఠిత దీక్షతో పోరాడుతున్న సిఐటియు మహాసభలు ఈ ప్రాంతంలో జరగటం ఈ ప్రాంత పోరాటాలకే వెన్నుదన్నుగా నిలుస్తాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో కార్మిక హక్కులకై , ఉద్యోగ భద్రతకై సిఐటియు పోరాడుతుందన్నారు. స్కీం వర్కర్ల సమస్యలపై కనీస వేతనాల అమలకై అసంఘటితరంగ కార్మికులకు సిఐటియు ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. విశాఖలో జరిగే బహిరంగ సభకు సిఐటియు అఖిలభారత నాయకులు పాల్గొన్నారన్నారు. నాలుగో తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి టౌన్ కొత్త రోడ్డు వద్ద గల ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వరకు భారీ కార్మిక ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ .బ్రహ్మాజీ, జయలక్ష్మి, హేమ, సరస్వతి, లక్ష్మి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# డిపి అండ్ జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక




**కశింకోట, డిసెంబర్ 28 మనసులో మాట..** మేజర్ పంచాయతీ కశింకోట డిపి అండ్ జెడ్పీ హైస్కూల్ 1992బి93 టెన్త్ బ్యాచ్ పూర్వపు విద్యార్థులు అనకాపల్లి మండలం సత్యనారాయణ మూర్తి దేవస్థానం వద్ద కలిశారు. సుమారు 33 సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థులంతా ఒకచోటకు చేరారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థుల్లో ఆర్థికంగా వెనకబడిన వారికి సహాయం చేయాలని తీర్మానం చేశారు. ఇందుకోసం శాశ్వత నిధి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థుల కమిటీ సభ్యులు మల్ల రాంబాబు, దాడి ఉదయ్ కుమార్, మేడిశెట్టి నూకరాజు, పే లూరి గణేష్, నంబారు రమణ, భరిని కాన సింహాచలనాయుడు, కోన గంగరాజు, చెల్లిబోయిన బాలేష్ తదితరులు పాల్గొన్నారు.



# మకరజ్యోతి మహోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న

**నర్సీపట్నం ,డిసెంబర్ 28 (మనసులో మాట)..** జనవరి 14వ తేదీ నుండి 16 వరకు మూడు రోజుల పాటు నర్సీపట్నం శ్రీస్వామి అయ్యప్ప దేవాలయంలో మకరజ్యోతి మహోత్సవాల కరపత్రాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మహోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ 1983లో స్థాపించబడిన నర్సీపట్నం శ్రీస్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కఅపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం ఉత్సవ వివరాలను ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. జనవరి 14 నుండి 16 వరకు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి స్వామివారికి విశేష పూజలు, పంచామృతాభిషేకాలు జరుగుతాయన్నారు. జనవరి 15 సాయంత్రం 5 గంటలకు కేరళ వాయిద్యాలు, భజన బృందాలతో స్వామివారి రథయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతుందని చెప్పారు. రాత్రి 7 గంటలకు జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్, ఐజీ కిల్లాడ సత్యనారాయణ, సంగీత దర్శకుడు కోటి, గాయకుడు మనో, సినీనటుడు సత్యసాయి శ్రీనివాస్, సీనిగాయకుడు దొంతం శెట్టి ధీరజ్, మాటీవీ సింగర్ జీవి శ్రీకీర్తిలకు సన్మానం కార్యక్రమంతో పాటు శ్రీగజముఖ నృత్య అకాడమీ వారిచే క్లాసికల్ డ్యాన్స్ ప్రదర్శన ఉంటుందన్నారు. అలాగే రోషన్ లాల్ ఆర్కెస్ట్రా వారి చే సినీ సంగీత విభావరి జరుగుతుందని వివరించారు. అలాగే జనవరి 16 రాత్రి 7 గంటలకు ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ పండు మాస్టర్, పల్సర్ బైక్ ఝాన్సీ, మణికంఠ, రిషిఖ, జబర్దస్త్, ఢీ-20 ఫేమ్ ఆర్టిస్టులతో బాలు రైడర్స్ ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ దంపతులు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ దంపతులు వ్యవహరించనున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ కేంద్ర మంత్రి అప్పలనాయుడు శతజయంతోత్సవాలు

### గౌరీయుల ఆత్మీయ సమ్మేళనం లో పలువురు గవర ప్రముఖులకు ఘనసత్కారం



**విశాఖపట్నం, డిసెంబర్ 28 (మనసు లో మాట):** సింహచలం లోని కాలభైరవ ఆలయ సమీపంలో కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్వర్యంలో ఆదివారం మాజీ కేంద్ర మంత్రి ఎస్.ఆర్.ఎ.ఎస్ అప్పలనాయుడు శత జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అలాగే గౌరీయుల ఆత్మీయ సమ్మేళనం లో పలువురు ప్రముఖులను సత్కరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విఫ్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పెతకం శెట్టి గణబాబు , విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ, కేంద్ర గౌరీ సంఘం అధ్యక్షులు బుద్ద శివాజీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర తదితరులను ఘనంగా సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కేంద్ర గౌరీ సేవా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సూర్యచంద్ర ఆధ్వర్యంలో

# అనాధ పిల్లలకు దుస్తులు పంపిణీ



నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 28, ( మనసులో మాట) : మున్సిపాలిటీలోని సుమారు 50 మంది అనాధ పిల్లలకు అవసరమైన దుస్తులను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆదివారం పంపిణీ చేశారు. పిల్లలకు కొత్త దుస్తులు అందజేయడంతో పాటు, వారి చదువు, ఆరోగ్యం, భవిష్యత్‌పై ఆరా తీశారు. వారి సమస్యలను శ్రద్ధగా విని, ఎప్పుడు అవసరమైనా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, సేవాభావమే జనసేన పార్టీ మూల సిద్ధాంతమని, సమాజంలో ప్రతి ఒక్కరూ వారి స్థాయికి తగ్గట్టుగా అవసరమైనవారికి సహాయం చేయాలన్నారు. అనాధ పిల్లలు కూడా సమాజంలో గౌరవంగా బ్రతికే హక్కు కలిగి ఉన్నారని, వారి అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ముందుకు రావాలని కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలకు మంచి స్పందన వస్తున్నదని సూర్యచంద్ర తెలిపారు. నాయకుడిగా మాత్రమే కాకుండా, ఒక సేవకుడిగా ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ర్యాలీలు, ధర్నాలు కు అనుమతిలేదు

**- సి ఐ రామకృష్ణ**

**ఎస్. రాయవరం, డిశంబర్ 28,(మనసులో మాట):** నక్కపల్లి సర్కిల్ పరిధిలో ఎస్. రాయవరం, అడ్డురోడ్డు, కోట ఉరట్ల పరిసరప్రాంతాల్లో ఎటువంటి ధర్నా లు, నిరసనలకు అనుమతులులేవు అని నక్కపల్లి సి ఐ ఎల్ రామకృష్ణ తెలిపారు. నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున పోలీసులు అనుమతిలేకుండా ధర్నా లు, ర్యాలీలు చేయటంకాని, వాటిలో పాల్గొనటంచట్ట రీత్యా నేరమనీ, అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సి ఐ తెలిపారు.

## వ్యాక్సిన్ వేశారు.. క్యారియర్లు వదిలేశారు

**- దేవరాపల్లిలో వైద్య సిబ్బందిని నిర్లక్ష్యం**



**దేవరాపల్లి, డిసెంబర్ 28, (మనసులో మాట) :** దేవరాపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఎంత నిర్లక్ష్యంగా వైద్య సేవలు అందిస్తున్నారో పై చిత్రాన్ని చూస్తే అర్థమవుతుంది. ఈనెల 21న ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా డిసెంబర్, జనవరి నెలలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఎంత శ్రద్ధగా వ్యాక్సిన్ క్యారియర్లను భద్రపరుస్తారో.. అంతే శ్రద్ధగా కార్యక్రమం అనంతరం భద్రపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు విరుద్ధంగా దేవరాపల్లి వైద్య సిబ్బంది వ్యవహరించిన నిర్లక్ష్య వైఖరికి ఇదే నిదర్శనం. దేవరపల్లిలోని రామాలయం సమీపంలో ఉన్న పాత సబ్ సెంటర్ వద్ద ఆరు బయటనే రెండు వ్యాక్సిన్ క్యారీలను వదిలేశారు. వ్యాక్సిన్ కార్యక్రమం జరిగి వారం రోజులు గడుస్తున్న వీటి దిక్కు చూసేవారే లేరని ఆరోగ్య సిబ్బందిపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పరమేశ్వరరావుకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు.



**రావికమతం మనసులో మాట, డిసెంబర్ 28..** అనకాపల్లి జిల్లా రావికమతం మండలం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు కి జన్మదిన సందర్భంగా జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు రావికమతం మండల బీజేపీ నాయకులు విడుదల చేసిన ప్రకటనలో ఆయన నాయకత్వ గుణాలను, పార్టీ పట్ల ఉన్న అంకితభావాన్ని ప్రశంసించారు. నాయకులు పేర్కొన్న ప్రకారం, పరమేశ్వరరావు గారు సాధారణ కార్యకర్తలతోనూ, నాయకులతోనూ ఎటువంటి తేడా లేకుండా అందరికీ సమానంగా స్పందించే సహృదయుడని పేర్కొన్నారు. ఎప్పుడైన సమస్య చెప్పినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించే గుణం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని అన్నారు. పార్టీ పట్ల పరమ నిబద్ధతతో పనిచేస్తూ, "దేశం ముందు కుటుంబం తరువాత" అనే సిద్ధాంతాన్ని నిబద్ధంగా ఆచరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారిలో రావికమతం మండల బీజేపీ అధ్యక్షులు మరియు మేడివాడ కోఆపరేటివ్ అధ్యక్షులు గూటాల చిన్న, మండల ప్రధాన కార్యదర్శి మరియు నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ దంట్ల సత్యనారాయణతో పాటు, ఇతర మండల నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు పరమేశ్వరరావు మరిన్ని పుట్టినరోజులు ఆరోగ్యంగా, ఆనందంతో జరుపుకోవాలని, పార్టీ శ్రేయస్సు కొరకు ఆయన నాయకత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

**- ఏపీ టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేతలు**




**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 28 (మనసులో మాట):** రాష్ట్రంలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను అర్హత నుంచి మన వహించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. ఆదివారం అనకాపల్లి న్యూ కాలనీలో ఏ పి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చాలాకాలంగా ఉపాధ్యాయులుగా పని చేస్తున్న సీనియర్ ఉపాధ్యాయులను టెట్ ఎలిజిబిలిటీ పరీక్ష నుంచి మినహాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులకు నూతన వేతన సవరణ సంఘాన్ని (పి ఆర్ సి) నియమించాలని, ఐ ఆర్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల డి ఎ, ఇతర బకాయిలన్నీ చెల్లించాలన్నారు. ఏ పీ టీ ఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సీనియర్ నేత, మాజీ రాష్ట్ర కార్యదర్శి బి వెంకటపతి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాప్ ల భారం వెంటనే తగ్గించాలన్నారు. ఉపాధ్యాయులందరినీ పూర్తిగా భోధన కే పరిమితం చేయాలన్నారు. బోధనేతర పనులు అప్పగించొద్దన్నారు. విద్యా శాఖపై ఇతర శాఖల అధికారుల పెత్తనం లేకుండా చూడాలన్నారు. పర్యవేక్షణ ఇతర బాధ్యతలన్నీ విద్యాశాఖ అధికారులకే అప్పగించాలన్నారు. ఇతర శాఖల అధికారులకు అప్పగించడం వలన సమయం వృధా తప్పా, ఎటువంటి ప్రయోజనం ఉండదన్నారు. ఈ శాఖలో లేని విధానం ను విద్యా శాఖ పై చేపట్టి ప్రయోగాలు చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులు ప్రశాంతంగా, సక్రమంగా వారి విధులు వారు నిర్వహించుకునే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదే నన్నారు. అన్ని పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేవీవీఏ ధర్మారావు, ఎస్ దుర్గాప్రసాద్, మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూర్యనారాయణ, సన్యాసినాయుడు, కొణతాల గణేష్, నూకేష్, బాపు నాయుడు, నరసయ్య నాయుడు, కన్నారావు, కిరీటి, గణపతి, విజయలక్ష్మి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యకర్తలకు ప్రశంస పత్రం అందించిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, డిసెంబర్ 28, (మనసులో మాట) :** బడుగు, బలహీన వర్గాల రాజకీయ చైతన్యం కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అన్నివేళలా అండగా నిలుస్తుంది కార్యకర్తలే అని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి అన్నారు. కార్యకర్తల సంక్షేమాన్ని గుర్తిస్తూ ఉత్తమ కార్యకర్త సుపరిపాలన తొలి అడుగులో భాగంగా వారికి పార్టీ తరపున ప్రశంసా పత్రాన్ని అందిస్తున్నామని ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ములకలాపల్లి గ్రామానికి చెందిన చామంతుల సన్యాసిరావు(బాలు), ఏ. కొత్తపల్లి గ్రామం నుంచి పెద్దాడ ఏరుకు నాయుడు, ఎం అలమండ గ్రామం నుంచి రెడ్డి గోవింద, ముషిడిపల్లి బొడ్డు వెంకటరావు, మారేపల్లి ఆవుగడ్డ భరద్వాజ్, నాగయ్యపేట కర్రి దేముళ్ళు, వాకపల్లి గుమ్మడి సాయి బాబా, బోయిలకింతాడ కొమర సన్యాసినాయుడు, ముషిడిపల్లి ఎలమంచిలి సతీష్ లకు వీరందరికీ ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను ఆదివారం ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పి వి జి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ చామంతుల వెంకన్నదొర, గ్రామ శాఖ అధ్యక్షుడు చామంతుల సంజీవ్, గ్రామ శాఖ కార్యదర్శి చామంతుల జగ్గారావు, బూత్ కన్వీనర్ ఇల్లపు అచ్చం నాయుడు, పతివాడ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలను పెంచుకోవడమే నిజమైన విద్య

**- ఇండియన్ హైకో క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ తలతోటి ప్రతి రాజు**



**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 28 (మనసులో మాట):** ప్రతి విద్యార్థి నీ నైపుణ్యాలను పెంచుకోవడమే నిజమేనా విద్యను అభ్యసించడమని ఇండియన్ హైకో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తలతోటి ప్రతిరాజు పేర్కొన్నారు. నైపుణ్యాలను పెంపొందించుకోవడమే నిజమైన విజయాన్ని ఇండియన్ హైకో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తల తోటి పృధ్విరాజ్ పేర్కొన్నారు. ఆనంద వేదిక ఆధ్వర్యంలో సుందరయ్యపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థుల కోసం నిర్వహించిన విద్యార్థుల భవిష్యత్తు నైపుణ్యాల పాత్ర అనే అంశంపై ఆయన ప్రసంగించారు. విద్యార్థులు ఎన్ని నైపుణ్యాలను వీలైతే అన్ని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా సాంకేతిక యుగంలో కంప్యూటర్ ఆధారిత నైపుణ్యాలు తప్పనిసరి అవసరంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఎడిటింగ్ పై విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. చిన్నతనము నుండే నైపుణ్యాలను పెంపొందించు కోవడం వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. సుందరయ్యపేట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సైకాలజిస్ట్ శంకర్ ప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, యావత్ భవిష్యత్తుకు సంబంధించిన నైపుణ్యాలను ఈ దశలోనే నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగు ఉపాధ్యాయిని శారద, హిందీ ఉపాధ్యాయులు కొణతాల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో చోద్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**గోల్కొండ మనసులో మాట డిసెంబర్ 28..** అనకాపల్లి జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో గొలుగొండ మండలం చోద్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కృష్ణదేవిపేట ఎస్సై రుషికేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే ప్రధాన ఆయుధమన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు ఇది అత్యంత కీలక దశ అని, ఈ సమయంలో సరైన మార్గదర్శకత్వం, అవసరమైన స్టడీ మెటీరియల్ అందితే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. జనసేన పార్టీ చేపడుతున్న విద్యాసంబంధిత కార్యక్రమాల్లో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. జనసేన ఆధ్వర్యంలో విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని సూర్యచంద్ర స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు చదువులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయపడటమే పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సెక్రటరీ అల్లాడ సురేష్, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, లీగల్ సెల్ అలివేలు మంగ, వాసం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు గారు స్కూల్ కమిటీ చైర్మన్ పోతల సత్తిబాబు, జనసేన నాయకులు అబ్బాయి నాయుడు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**మునగపాక, డిసెంబర్ 28, మనసులో మాట..** స్థానిక వుడ్ పేట హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో నిర్వహించినటువంటి అబాకస్ ఇంటర్నేషనల్ కాంపిటీషన్ నందు అనకాపల్లి లో గల ట్రైన్ యువర్ బ్రెయిన్ ఇన్స్టిట్యూట్ నుండి బొండాడ సునీత ఆధ్వర్యంలో మొత్తం 27మంది విద్యార్థులు మొదటి రౌండ్లో పాల్గొన్నారు. అందులో 19 మంది విద్యార్థులు సెకండ్ రౌండ్ కి అర్హత సాధించగా ,వారిలో ఆరుగురికి ప్రథమ బహుమతులు ఏడుగురికి ద్వితీయ బహుమతులు ఆరుగురికి తృతీయ బహుమతులు గెలుపొందారు. వారందరికీ ట్రైన్ యువర్ బ్రెయిన్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపక నిర్వాహకురాలు సునీత శుభాకాంక్షలు తెలియజేశారు, కార్యక్రమంలో హ్యాపీ కిడ్స్ కరెస్పాండెంట్ శేశెట్టి గిరీష్ కుమార్, విశ్రాంత నీటిపారుదల శాఖ ఏఈ మల్ల చిన్నారావు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అంద చేసిన పంచకర్ల

**పరవాడ డిసెంబర్ 28, (మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం గ్రామానికి చెందిన కోరుకొండ శంకరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే స్తోమత లేక ఆరోగ్య శ్రీ వర్తింపజేయక ఇబ్బంది పడుతున్న సమయంలో ఈ విషయాన్ని పంచకర్ల రమేష్ బాబుకు సర్వ సిద్ది సన్యాసి రాజు తెలియజేయగా స్పందించిన శాసనసభ్యులు తక్షణ సాయంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేయించి 43,7227 రూపాయలు చెక్కును సుజాత నగర్ క్యాంపు కార్యాలయంలో లంకెలపాలెం పి ఎసి ఎస్ డైరక్టర్ సర్వసిద్ధి సన్యాసి రాజు చేతులు మీదుగా అందజేశారు.

## జనవరి 4 చలో విశాఖ జయప్రదం చేయండి సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి పిలుపు




**పరవాడ డిసెంబర్ 28, (మనసులో మాట)..** పరవాడ సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని జనవరి 4న విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలం కేంద్రమైన పరవాడ మండల పరిషత్ కార్యాలయం నుండి సబ్ స్టేషన్ వరకు జనవరి 4 చలో విశాఖ జయప్రదం చేయాలని ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నం వేదిక కానున్నాయని సిఐటియు ఆవిర్భవించి 55 సంవత్సరాల కాలంలో మొదటిసారి ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం మహాసభలకు వేదిక కానున్నదని. ఈ మహాసభలకు 2000 మంది ప్రతినిధులు అన్ని రాష్ట్రాల నుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి హాజరవుతారని. ఈ మహాసభల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవుతారని. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, బయటికి మేడిపండులా ఉన్న ఈ చట్టం లోపల కార్పొరేట్ కంపెనీలకి అనుకూలమైన విధానాల్ని అమలు చేస్తున్నారని. ఇప్పటివరకు ఉన్న హక్కుల్ని కాలరాస్తున్నారని. ఈనేపథ్యంలో జరుగు మహాసభల్లో ముగింపుగా జనవరి 4న భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని, ఈ మహాసభలు జయప్రదానికి కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కే రమణి, ఎస్ శంకరమ్మ, దేవి, అనిత, అమ్మాజీ, నీలిమ, వరలక్ష్మి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, డిసెంబర్ 28, (మనసులో మాట) :** మండలంలోని ములకలాపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో షేక్ ఈశ్వరమ్మ ఇంటిలోని సర్టిఫికెట్లు, నగదు, బంగారం దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. స్థానిక కూటమి నాయకులు కూడా ఎమ్మెల్యేతో కలిసి కుటుంబానికి అండగా నిలిచారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, డిడి నాయుడు, మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాగులపల్లి సొసైటీకి ఉత్తమ ప్రతిభ అవార్డు

**- సొసైటీ సీఈవో మల్ల స్వామి చంద్ర నాయుడు**




**మునగపాక, డిసెంబర్ 28, మనసులో మాట..** మండలంలోని నాగులపల్లి సొసైటీ కి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి ఉత్తమ ప్రతిభ అవార్డు లభించింది. మునగపాక మండలం నాగులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఆదివారం గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన సహకార ఉత్సవాల్లో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ వారు నుండి నాగులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రైతులకు రుణ పంపిణీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి సంవత్సరం లాభాలను పంపిణీ చేస్తూ మరియు రైతు వ్యవసాయ దినుసులు నిల్వచేసుకునే నిమిత్తం సుమారు500 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన గొడవలు నిర్మాణం చేసి మరియు రైతు ఉత్పత్తి కేంద్రం (ఎఫ్ పి ఓ) ఎంపిక కాబడి అవగాహన సదస్సు నిర్వహిస్తు అన్ని రంగాలలో సభ్య రైతులకుసహకార సేవలకు ఎంపిక కాబడి ఈరోజు ఉత్తమ ప్రతిభా అవార్డు తో పాటు 25 వేల రూపాయలు నగదు బహుమానంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చైర్మన్ జి వీరాంజనేయులుమరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల అడిషనల్ రిజిస్టర్ ఆనందబాబు ,, కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు ఎన్ రఘురాం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు ఎండి. ఆర్వి రామకృష్ణారావు మరియు ఎన్సీబీసీ రీజనల్ మేనేజర్ గోస్వా చేతుల మీదగా సంఘ చైర్మన్ ఎల్లపు వెంకట భాస్కరరావు సంఘ సీఈవో మల్ల సోమచంద్ర నాయుడు, సంఘ పర్సనల్ మంత్రం జగదీష్ సదర బహుమానాలు పొందారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సంఘ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## గాజువాక లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవాదినోత్సవం

**గాజువాక (మనసులోమాట)డిసెంబర్ 28..** గాజువాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భవాదినోత్సవం గాజువాక రాజీవ్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పి సి సి అధికార ప్రతినిధి మరియు ఏపీ, తెలంగాణ స్టేట్ ఐ ఎన్ టీ యు సి నాయకులు జెర్రిపోతుల ముత్యాలు అధ్యక్షుతన జరిగింది ముందుగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం పార్టీ జెండా ప్రదర్శించారు.ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ 141 ఏళ్ళు చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ళు అధికారంలో ఉండి భారత దేశ సమైక్యత, సమగ్రతను కాపాడి ప్రజలు సంక్షేమం, బడుగు, బలహీన వర్గాల హక్కులు కాపాడుతు భారీ పరిశ్రమలు, ప్రాజెక్టలు స్థాపించి, సంపద సృష్టించి, భారత దేశానికి ప్రపంచంలో మంచి గుర్తింపు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చి%శీ%దని అన్నారు. భారతదేశ ప్రజలు భద్రతగా ఉండాలంటే 2029 లో జరుగు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దేశంలో గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధాని చెయ్యాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయుకులు ఉరుకూటి. అచ్చిబాబు, యరబాల భూలోక, ములకలపల్లి రాజుబాబు, శనివాడ వీరరావు, హరిబాబు, అప్పల నరసయ్య, ఆనంద్. నాయుడు, రాజు.

## ఫలించిన వైఎస్ఆర్సిపి పోరాట ఉద్యమం

- మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే యధావిధిగా కొనసాగింపు
- అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, డిసెంబర్ 28, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక బొడ్డేడ ప్రసాద్ కార్యాలయంలో ప్రసాద్ మాట్లాడుతూ గత నెల 28వ తేదీ నుండి వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ,అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ సారధ్యంలో వివిధ రూపాల్లో చేపట్టినటువంటి నిరసన కార్యక్రమాలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే యధావిధిగా కొనసాగించాలని చెప్పడం జరిగింది. అయితే స్థానిక శాసనసభ్యుడు ఎలమంచిలి లో ఉన్న నాలుగు మండలాలను డివిజన్లోనే కొనసాగించాలని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఆయన మాటలను పెడచెవిన పెట్టడం చూస్తే ఆయనకున్న గౌరవం ఎంతో తెలుస్తుంది అని ప్రసాద్ అన్నారు. డిడిఆర్సి లో తీసుకున్న నిర్ణయానికి తీర్మానానికి విలువలు లేకుండా పోతున్నాయని, ఒక్క మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్లో ఉంచుతూ మిగతా మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేస్తున్న అడ్డ రోడ్డు రెవెన్యూ డివిజన్లో కలపడం భాగం కాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేసి ఎలమంచిలి నియోజకవర్గంలోని మూడు మండలాలను యధావిధిగా అనకాపల్లి డివిజన్లోనే కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## టి. సిరసపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




**మునగపాక, డిసెంబర్ 28, మనసులో మాట..** మండలంలోని టి సిరసపల్లి డౌన్ కాలనీలో రామాలయం దగ్గర మై రా డయాబెటిస్ ఫౌండేషన్ మరియు అమెరికన్ క్లినిక్ అనకాపల్లి సయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఉదయం తొమ్మిది నుండి 12 గంటల వరకు నిర్వహించారు. ఈ శిబిరానికి ప్రజలను స్పందన లభించింది. షుగర్, బిపి, వివిధ రుగ్మతలతో బాధపడుతున్న ప్రజలను గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు మద్దాల వీరు నాయుడు మాట్లాడుతూ సమాజంలో షుగర్ మరియు ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడం తొందరగా వ్యాధులను గుర్తించి సరైన చికిత్స కు దారి చూపడం ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు న్యాయమైన వైద్య సేవలు ఉచితంగా అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడడం మైరా డయాబెటిస్ ఫౌండేషన్ యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల గణేష్, డాక్టర్ సునీల్ కుమార్ వారి బృందం పాల్గొన్నారు

# స్నేహ బంధము ఎంత మధురం

### అది చెదిరిపోదు కరిగిపోదు జీవితాంతం - 1988, 89 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు



**మునగపాక, డిసెంబర్ 28, మనసులో మాట..** మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో 1988, 89 లో 10వ తరగతి చదివిన బ్యాచ్ విద్యార్థులు వాడ్రాపల్లిలో ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. ఎన్నోసంవత్సరాలుగా ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉద్యోగ వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట చేరి ఆత్మీయ సమావేశం చేసుకున్నారు. ఎక్కడెక్కడో ఉండి ఒక చోటికి చేరి ఒకరినొకరు పలకరించి పలకరించి పోయారు. ఆత్మీయ లింగణం చేసుకున్నారు. చిన్ననాటి చిలిపి శ్రేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఏరా పిల్లలు ఎలా ఉన్నారు, ఏమి చేస్తున్నారు. ఆరోగ్యం ఎలా ఉంది అని కుశల ప్రశ్నలతో ముచ్చటించుకున్నారు. విద్య నేర్పిన గురువులను ఆట పట్టించిన వైనాన్ని నెమరు వేసుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ పాటల పాడుకున్నారు. విద్య నేర్పిన పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మనతో చదువుకున్న కుటుంబాల పిల్లలకు ఇబ్బందులు ఉంటే వారికి సాయం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్ల వరహానరసింగరావు, నల్ల జోగారావు, సూరిశెట్టి ప్రసాద్, సూరిశెట్టి రాము, టెక్కలి పరశురాము, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# కిక్కిరిసిన పర్యాటకం

### చాపరాయి జలవిహారిలో సందడి చేస్తున్న పర్యటకులు..



**డుంబ్రిగుడ, డిసెంబర్ 28, (మనసులో మాట): -** మండలంలోని పర్యాటక కేంద్రాలు ఆదివారం కిక్కిరిసిపోయాయి పర్యాటక కేంద్రం చాపరాయి, అంజోడ సిల్క్ ఫాం పీనరిలో సందర్శకులతో కిటకిటలాడాయి. పర్యాటకుల తాకిడితో చాపరాయి జలవిహారిలో ట్రాఫిక్ ఏర్పడింది. ఎస్సై సురేష్ నేతృత్వాన పోలీసు యంత్రాంగం ట్రాఫిక్ నియంత్రించారు. జలవిహారిలో సరదా స్నానాలు, గిరిజన సంప్రదాయ నృత్యాలతో పర్యాటకులు ఆనందంగా గడిపారు.



## ఉదారత భావాన్ని చాటుకున్న బికే నాయుడు..

**డుంబ్రిగుడ, డిసెంబర్ 28, (మనసులో మాట):** అరకు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొమ్ములు నాయుడు ఉదారత భావాన్ని చాటుకున్నారు. మండలంలోని గుంట గన్నెల పంచాయితీ లక్క గ్రామానికి చెందిన కిల్లో భగవాన్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. పేద కుటుంబం కావడంతో పెద్దకర్మకు ఇబ్బందులు ఎదురయ్యాయి. చలించిన ఆయన బాధిత గిరిజనుడి స్వగ్రామానికి చేరుకొని పెద్దకర్మకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, నగదును అందజేశారు. ఆయన ఉదారత భావంపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ విశ్వనాథం, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు అర్జున్, పెస కమిటీ సభ్యులు గాసి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**దేవరాపల్లి, డిసెంబర్ 28, (మనసులో మాట) :** అనారోగ్యం బారిన పడి వివిధ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందిన బాధితులకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలిచింది. మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. మండలంలోని నాగయ్య పేటకు చెందిన బోగేష్ కు రూ.74 వేలు, దండునాయుడికి రూ.20 వేల 200, గరిసింగి పంచాయితీ చిన గంగవరం గ్రామానికి చెందిన అద్దిపల్లి ఈశ్వరమ్మకు 65 వేల రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, దేవరాపల్లి మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, మాజీ కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, జిల్లా టిడిపి తెలుగు యువత కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు (జి కె) సర్పంచ్ లు కర్రి పుష్ప, ఆదిరెడ్డి వరలక్ష్మి, సీనియర్ టిడిపి నాయకులు కర్రి నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి గ్రామ రెవెన్యూ అధికారులు సంఘ అధ్యక్షులు గా అమిరపు శశిధర్ ఏకగ్రీవ ఎన్నిక



**అనకాపల్లి, డిసెంబర్ 28 (మనసులో మాట):** అనకాపల్లి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులు సంఘం అధ్యక్షులు గా అమిరపు శశిధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఆ సంఘ ప్రధాన కార్యదర్శి గా ఈర్లె శివశంకర్, అసోసియేట్ అధ్యక్షులు గా దేవాడ చిన్నంనాయుడు, కోశాధికారి ఆశ ఎన్నికవడం జరిగింది. అనకాపల్లి జిల్లా మండల ప్రజా పరిషత్ కార్యాలయ మీటింగ్ హాలులో ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర ఎన్నికల అధికారులు డి. రాజేష్ కుమార్, బి. రాంజీ లు ఎన్నికల ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి శంకర్, అసోసియేట్ అధ్యక్షులు బి. శ్రీనివాసరావు, పలివెల వెంకట్రావు, జిల్లా నలుమూల నుంచి గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మునగపాక ముసలి తల్లి ఆలయం దగ్గర పూర్వపు విద్యార్థుల పూర్వ కలయిక

### 1994, 95 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు



**మునగపాక, డిసెంబర్ 28, మనసులో మాట..** మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో 1994, 95 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక, ఆరభుపాలెం ముసలి తల్లి గుడి 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు,పెంటకోట విజయ్, సూరిశెట్టి జోగారావు, ఎల్లపు సత్యనారాయణ( హైదరాబాద్),పెంటకోట పట్టాభి,కర్రి భాస్కరరావు,మల్ల పరదేశి నాయుడు, పెంటకోట గోపీనాథ్,దొడ్డి రమణ, సూరిశెట్టి సోమేశ్వర ఎఫ్ సిరావు, కే ఎన్ వి ఎస్ గుప్తా,మన్నె జయప్రకాష్,ఎల్లపు నాగేష్,దొడ్డి కృష్ణ,వేగి కొనుమ నాయుడు, కొయిలాడ శివాజీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాచ్ విద్యార్థి మునగపాక గ్రామానికి చెందిన పెంటకోట విజయ్ తెలుగుదేశం పార్టీ మునగపాక మండల శాఖ అధ్యక్షునిగా పదవి రావడంతో బ్యాచ్ విద్యార్థులు విజయ్ ను ఘనంగా సత్కరించారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 28:** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని ఏపీయూడబ్ల్యూజే డిప్యూటీ జనరల్ సెక్రటరీ పిఎస్ఎస్ వి ప్రసాద్ అన్నారు. విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులకు చేదోడువాదోడుగా ఉంటామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఐజేయు ప్లీనరీ ఆవిష్కరించారు. విజయనగరం జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగాల నరసింగరావు వృత్తిపరంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని గురించి పట్టించుకోవడం లేదని చెప్పారు. జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. అనారోగ్యానికి గురైన జర్నలిస్టులకు సంక్షేమ సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి వేదుల సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ సురేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంఎస్ ఎన్ రాజు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు టి రాధాకృష్ణ, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు సన్యాసిరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు విఎం పాత్రో, ఉపాధ్యక్షుడు పంచాది అప్పారావు,చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు కెజె శర్మ, ప్రధాన కార్యదర్శి సముద్రాల నాగరాజు తోపాటు అనేకమంది పాత్రికేయులు పాల్గొన్నారు.

## అనకాపల్లి విఆర్ఒల డివిజన్ కార్యదర్శిగా నాగేశ్వరరావు ఎన్నిక




**దేవరాపల్లి, డిసెంబర్ 28, (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా విఆర్వోల అసోసియేషన్ ఎలక్షన్ ఆదివారం రాష్ట్ర విఆర్వోల సంఘం ఆదేశాల మేరకు అనకాపల్లిలో జరిగింది. ఈ ఎన్నికలో దేవరాపల్లి విఆర్ఓ బి. నాగేశ్వరరావు (రాజు), డివిజన్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. అలాగే కాశీపురం వీఆర్వో డి.కాసప్ప జిల్లా జాయింట్ సెక్రెటరీగా నియమితులయ్యారని వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల శంకరరావు తెలిపారు. ఈ నూతన కార్యవర్గంలో ఎన్నికైన వారిని మండల వీఆర్వోలంతా అభినందనలు తెలిపారు.

## రోలుగుంట మండలంలో బిజెపి జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**రోలుగుంట మనసులో మాట డిసెంబర్ 28..** అనకాపల్లి జిల్లా రోలుగుంట, అనకాపల్లి జిల్లా బీజేపీ ప్రెసిడెంట్ ద్వారపురెడ్డి పరమేశ్వరరావు జన్మదినాన్ని మండల ప్రధాన కార్యదర్శి చిటికల వెంకటరమణ, మండల మాజీ అధ్యక్షులు, చోడవరం మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కర్రి తమ్మి నాయుడు ఆధ్వర్యంలో బుచ్చింపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు కార్యకర్త స్థాయి నుంచి పార్టీ అడుగజాడల్లో నడుస్తూ అందరి మన్ననలు పొంది జిల్లా ప్రెసిడెంట్ స్థాయికి పరమేశ్వరరావు చేరుకున్న తీరును ప్రజలతోపాటు కార్యకర్తలు, నాయకులతోనూ మెలిగే విధానాలను వివరించారు . గ్రామంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు మంగళవంతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బీజేపీలో ఐక్యత, కార్యకర్తల మధ్య సోదర సౌభ్రాతృ భావాన్ని ప్రదర్శించింది. జిల్లా నాయకుడి నాయకత్వ గుణాలను కొనియాడుతూ అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ గా రాము




అనకాపల్లి రూరల్, డిసెంబర్ 28 (మనసులో మాట): ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఉద్యోగుల, మినిస్ట్రీరియల్ సంఘం అనకాపల్లి యూనిట్ అధ్యక్షుడిగా డి రాము ఎన్నికయ్యారు. ఆదివారం అనకాపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సెక్రటరీగా నర్సింగరావు, సెక్రటరీగా ప్రసాద్ కుమార్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులు డివిఎస్ గౌరీపతి, జిల్లా అధ్యక్షుడు ఎల్ సత్తిబాబు, ఏ సత్యనారాయణ, గంగాధర్, సత్యనారాయణ, రామ్ కుమార్ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

సోమవారం 29 డిసెంబర్ 2025






# ‘విలీనం’ పేరుతో అటకెక్కిన పంచాయతీ పాలన

- ▸▸ ఎన్నికలు నిర్వహించరు.. ప్రజాప్రతినిధులు కనిపించరు
- ▸▸ అజమాయిషీ కరువై..దారి మళ్ళిన ప్రజాధనం
- ▸▸ దశాబ్దంన్నర కాలంగా కోట్లాది రూపాయల నిధులు హాం ఫట్
- ▸▸ రాజకీయ కుమ్మక్కుతో గ్రామ పంచాయతీల ఆదాయం స్వాహా
- ▸▸ వందల కోట్ల రూపాయల అవినీతి ఆరోపణలు ▸▸ ఇన్చార్జుల పాలనతో.. అభివృద్ధి శూన్యం
- ▸▸ రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం నియోజకవర్గాలలో అనేక గ్రామాలలో సమస్యల తిష్ట

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28:** దేశానికి పట్టుగొమ్మలు గ్రామ పంచాయతీలని మహాత్మా గాంధీ అన్నారు. గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమని పాలకులు వేదికలెక్కి ఉపన్యాసాలిస్తారు. తీరా ఆచరణలోకి వచ్చే సరికి గ్రామాలంటే అధికారులకు, పాలకులకు చిన్న చూపు. గ్రామ పంచాయతీలకు పన్నులు, అభివృద్ధి నిమిత్తం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే కోట్లాది రూపాయలు బకాసురులు స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు మిన్నంటుతున్నాయి. రాజమహేంద్రవరం నగరంలో ‘విలీనం’ పేరుతో గ్రామ పంచాయతీల్లో పాలన మాయమై.. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. గత 2011 నుంచి ‘విలీనం’ నెపంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో చెప్పకనే తేట తెల్లమవుతోంది. ఏకంగా దశాబ్దన్నర కాలంగా అంటే..గ్రామ పంచాయతీ ఎన్నికలు గత పదిహేను సంవత్సరాలుగా నిర్వహించకుండా ‘విలీనం’ వంకతో కాలాన్ని గడిపేస్తూ అందిన కాడికి అటు పాలకులు, ఇటు అధికారులు స్వాహా చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు గగ్గోలు పెడుతూనే ఉన్నాయి. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలోని రాజానగరం మండలంలోని కొన్ని గ్రామాలు, వేమగిరి పంచాయతీలతో కలిపి మొత్తం 21 గ్రామ పంచాయతీల్లో ‘విలీనం’ ముసుగులో అభివృద్ధి మంచమెక్కింది. 2011 సంవత్సరం నుంచి ‘విలీనం’ పేరు చెప్పి గ్రామ పంచాయతీ ఎన్నికలను ఉద్దేశపూర్వకంగానే నిర్వహించకుండా కాలయాపన చేయడం ఘోరమైన ప్రజాస్వామ్య హత్య అనే చెప్పాలి. రాజమహేంద్రవరం రూరల్ లో పిడింగొయ్యి, ధవళేశ్వరం, బొమ్మూరు, రాజోలు, వేమగిరి, హుకుంపేట, శాటిలైట్ సిటీ, కొంతమూరు, కాతేరు, తొర్రేడు, వెంకట నగర్, రాజానగరం మండలంలో లాలా చెరువు, దివాన్ చెరువు, గాడాల, మధురపూడి, నిడిగట్ల, రాజానగరం, చక్రద్వారబంధం, నామవరం తదితర గ్రామ పంచాయతీలకు గత పదిహేను సంవత్సరాలుగా (మూడు దఫాలు) ఎన్నికలే నిర్వహించలేదంటే ఎవరిది నిర్లక్ష్యం..అధికారులదా, పాలకులదా?.

ఈ వ్యవహారంలో కొంతమంది అధికారులు, కొంతమంది ప్రజాప్రతినిధులు..ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే రాజకీయ కుమ్మక్కు. గ్రామ పంచాయతీలను అడ్డంగా దోచుకు తింటున్నారు. ఆయా గ్రామాల్లో వందల కోట్ల రూపాయల మేర అవినీతి ఆరోపణలు వచ్చినా..ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన కొంతమంది ప్రబుద్ధులు ఈ దోపిడీని కప్పిపుచ్చే సంస్కృతి నిరంతరం కొనసాగుతోంది.

**విలీనం పేరుతో.. వెనుక దగా, ముందు దగా..**

విలీనం పేరుతో రాజమహేంద్రవరం చుట్టు పక్కల 21 గ్రామ పంచాయతీలకు చెందిన కోట్లాది రూపాయలు ప్రజా ధనం స్వాహా అవుతోంది. స్వార్థ పరుల బొజ్జలు పెరిగిపోతున్నాయి. పన్నుల రూపంలో ప్రజలు కట్టిన డబ్బుకు జవాబుదారీతనం లేదు. తాగునీరు, రహదారులు, కాలువలు, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. గ్రామాలలో అభివృద్ధి పూర్తిగా శూన్యమని ఆయా గ్రామ పంచాయతీలలో ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సొమ్ము దుర్వినియోగం అవుతోందని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు చేసిన విచారణ కేవలం కాగితాలకే పరిమితం. విజిలెన్స్ విచారణ నివేదికలు ఏమి చెప్పాయో, ఏమి తేల్చాయో ఎవరికీ తెలియదు. అంతా గోప్యమే. నిధులు దుర్వినియోగం అయినట్టు నిర్ధారణ అయిందని ఆ నోటా..ఈ నోటా చెప్పుకోవడం మినహాయిస్తే..ఏ అధికారిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గ్రామ పంచాయతీలలో దాదాపు అంతా ఇన్చార్జుల పాలనే. ప్రజలకు అధికారులెవరూ అందుబాటులో ఉండరు. ప్రజా సమస్యలు వినే సమయం, తీరికా ఉండదు. నాయకుల ముందు హాజరు వేయించుకుంటే చాలనేటట్లు అధికార వ్యవస్థ దిగజారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల తరపున ఉద్యమిస్తాం: బీసీవై



గ్రామ పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం వల్ల అభివృద్ధి కరువైందని, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ సీనియర్ నేత అత్తిలి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల తరపున ఉద్యమించడానికి సమాయత్తమవుతున్నట్టు ‘మనసులో మాట’ ప్రతినిధికి తెలిపారు. ఎన్నికలు లేకపోవడం వల్ల ప్రశ్నించే హక్కు లేకుండా పోయిందన్నారు. పాలన అనేది అవినీతికి అడ్డాగా మారిందన్నారు. తక్షణమే 21 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించాలని అత్తిలి రాజు డిమాండు చేశారు. 2011 నుండి జరిగిన అవినీతిపై న్యాయ విచారణ జరపాలని, ప్రజా ధనం దోచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. ఈ దోపిడీకి, ప్రజాస్వామ్య హత్యకు వ్యతిరేకంగా తమ బీసీవై పార్టీ ఉద్యమించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికలు లేకుండా పాలన కాదు..అది దోపిడీ రాజ్యమని, ప్రజల హక్కుల కోసం పోరాటం తప్పదని బీసీవై పార్టీ సీనియర్ నేత అత్తిలి రాజు హెచ్చరించారు.




# క్రెడాయ్ కు సంపూర్ణ సహకారం

## - సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28 :** పిడింగొయ్యిలోని క్రెడాయ్ కార్యాలయంలో నిర్వహించిన క్రెడాయ్’ సమావేశానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రెడాయ్ ప్రతినిధులు పలు అంశాలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై ఆయన సానుకూలంగా స్పందించారు. సమాజ అభివృద్ధి, రాష్ట్ర ప్రగతిలో భాగమైన క్రెడాయ్ కు తాము, తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వ్యాపార సంస్థల యొక్క అభివృద్ధికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ప్రభుత్వ సహకారం ఏ విధంగా కావాలంటే ఆ దిశగా ఆలోచలు చేస్తుందన్నారు. మీ వ్యాపారాలు బాగుంటే అదే ప్రభుత్వానికి రాబడి అని, రాష్ట్రం ప్రగతి మార్గంలో పయనించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు క్రెడాయ్ ప్రతినిధులతో అన్నారు. క్రెడాయ్ విన్నవించిన ప్రతి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో క్రెడాయ్ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ యూనిట్

# ఎన్నికలు ఏకగ్రీవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా యూనిట్ ఎన్నికలు ఆదివారం రాజమహేంద్రవరం లోని రెవెన్యూ భవన్‌లో ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా రెండవసారి గొలుగూరి బాపిరాజు (డిప్యూటీ తహసీల్దార్), సహాధ్యక్షునిగా ఎం కాంతి ప్రసాద్ (డిప్యూటీ తహసీల్దార్), కార్యదర్శిగా సీహెచ్ సురేష్ బాబు (డిప్యూటీ తహసీల్దార్), కోశాధికారిగా ఎస్ కేఎండీ లాల్ అహ్మద్ (డిప్యూటీ తహసీల్దార్), వారి కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సదరు ఎన్నికలకు ఎన్నికల అధికారిగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కలెక్టరేట్ (కాకినాడ) ఎం రామ్మోహన్ పరిశీలనాధికారిగా జీ శ్రీనివాస్ (డిప్యూటీ తహసీల్దార్, కపిలేశ్వరపురం) లను రాష్ట్ర సంఘం నియమించింది. ఎన్నికైన సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సంఘం పదవీ కాలం 2025 నుంచి 2028 వరకు మూడు సంవత్సరాలుగా ఉంటుందని తెలిపారు. అధ్యక్షునిగా ఎన్నికైన గొలుగూరి బాపిరాజు మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నిక జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని విధులకు హాజరయ్యే రెవెన్యూ ఉద్యోగులకు మెరుగైన వసతి కల్పించేందుకు రెవెన్యూ భవన్ నవీకరణ, ఉద్యోగుల ఇన్సూరెన్స్, అలాగే కలిసి వచ్చే ఉద్యోగులతో ఒక సొసైటీగా ఏర్పడి ఇండ్ల స్థలాల కల్పన వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సహకారంతో ఈ లక్ష్యాలను పుష్కరాలలోపే సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివిజన్ అధ్యక్షుడు వీ శ్రీనివాస రావు (డిప్యూటీ తహసీల్దార్, రాజమహేంద్రవరం అర్బన్), కొవ్వూరు డివిజన్ అధ్యక్షుడు కే రవి విక్రమ్ (డిప్యూటీ తహసీల్దార్, ఆర్డీవో ఆఫీస్, కొవ్వూరు), కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు బీ కృష్ణ శాస్త్రి, మూడు యూనిట్ల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## మహనీయుల విగ్రహావిష్కరణల్లో సమన్వయం అవసరం

**అనపర్తి (మనసులో మాట) డిసెంబరు 28 :** మహనీయుల విగ్రహావిష్కరణల సమయంలో సమన్వయం అవసరమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. రంగంపేట మండలం సుభద్ర విగ్రహావిష్కరణ సందర్భంగాతనకు అవమానం కలిగినప్పుడు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హడావిడి చేయడం సరికాదు అని సూర్యనారాయణ రెడ్డి అన్నారు. లి వంగవీటి మోహనరంగా పేదల పక్షాన నిలిచిన నాయకుడు అని ఆయన కొని యాడారు. తాను నిజాలు చెబుతాననే భయంతోనే రామకృష్ణారెడ్డి, తనకు మైక్ ఇవ్వకుండా అడ్డుకున్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. వైసీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ. రంగంపేట మండలం సుభద్రంపేట గ్రామంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణకు కమిటీ సభ్యులు పార్టీలకు అతీతంగా ప్రముఖులను ఆహ్వానించారని తెలిపారు. అయితే, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో ఒక వర్గంగా ఏర్పడి దూరంగా కూర్చోవడం విచారకరమని అన్నారు.

విగ్రహావిష్కరణ సమయంలో జన సంద్రోహం అధికంగా ఉండటంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుందని తెలిపారు. ఆ సమయంలో మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముందుకు వెళ్లారని, అదే సమయంలో తానూ కూడా ముందుకు వెళ్ళటానికి ఇబ్బంది పడ్డానని, శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి జనంలోనే ఉండిపోయారని తెలిపారు. ఈ చిన్న ఘటనను పెద్దదిగా చేసి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి స్టేజ్‌పైకి రాకుండా ‘తనకు అవమానం జరిగింది’ అంటూ హడావుడి చేయడం సరికాదని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మహనీయుల విగ్రహావిష్కరణ వంటి కార్యక్రమాల్లో సమన్వయంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా బాధ్యత వహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన వ్యక్తి గర్వంతో వ్యవహరించడం ఆయన అహంకార ధోరణికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. వంగవీటి మోహన రంగా అభిమానులను ఇలా అవమానించడం తగదని తెలిపారు. అదేవిధంగా, నల్లమిల్లి గ్రామంలో జరిగిన స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో సభాధ్యక్షునిగా ఉన్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవటానికి ప్రయత్నించారని తెలిపారు.

# నకిలీ ఇసుక వే బిల్లుల పట్టివేత

- ▸▸ ప్రక్కిలంకలో తెల్లవారుజామున సంయుక్త తనిఖీలు
- ▸▸ రెండు వాహనాలు స్వాధీనం - ఏడీ మైన్స్ డీ ఫణి భూషణ్ రెడ్డి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28:** జిల్లా గనులు- భూగర్భ శాఖ, జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారు జామున సుమారు 1.30 గంటలకు ప్రక్కిలంక గ్రామంలో ఆకస్మిక సంయుక్త తనిఖీలు నిర్వహించామని జిల్లా మైన్స్ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ తనిఖీల్లో ఇసుకను తరలిస్తున్న (ఏపీ39 టీక్యూ 0007, ఏపీ 37 టీఈ 6979 నంబర్లతో ఉన్న) రెండు వాహనాలను గుర్తించి తనిఖీ చేయగా, డ్రైవర్లు చూపిన వే బిల్లులపై ఉన్న క్యూఆర్ కోడ్లను ‘విజిలెన్స్ యాప్ ఫర్ సాండ్ బిల్స్’ ద్వారా స్కాన్ చేయగా, యాప్‌లోను, ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ వ్యవస్థ (ఏపీఎస్ఎంఎస్) పోర్టల్‌లోను ఎటువంటి డిస్పాచ్ వివరాలు లభించలేదన్నారు. అదే విధంగా, వే బిల్లులపై ముద్రించిన ఫాంట్ శైలి, ఏపీఎస్ఎంఎస్ డిస్పాచ్ యాప్ ద్వారా జారీ చేసే అసలు వే బిల్లుల ఫాంట్‌కు భిన్నంగా ఉండటంతో, సంబంధిత వే బిల్లులు నకిలీవిగా నిర్ధారణ చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో సదరు రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని, తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు భద్రపరచే నిమిత్తం అప్పగించినట్టు తెలిపారు.

అలాగే ప్రక్కిలంక-1 డిసిల్టేషన్ రీచ్‌లో డిసిల్టేషన్ చేసి ఇసుక రవాణాకు ఏజెన్సీగా ఎంపికైన ‘ది గణేష్ బోట్స్మెన్ అండ్ సాండ్ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్’ సంస్థ నకిలీ ఇసుక వే బిల్లులు జారీ చేసినట్లు గుర్తించడంతో, చట్ట ప్రకారం తగిన సెక్షన్ల కింద చర్యలు తీసుకునేందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ అధికారులను కోరారు. తదుపరి చర్యగా సదరు సొసైటీకి కేటాయించిన శాండ్ సప్లై పాయింట్ లాగిన్ ఐడీని ఏపీఎస్ఎంఎస్ పోర్టల్‌లో బ్లాక్ చేయడం జరిగింది. ఇకపై ఏ ఇసుక రీచ్ ఏజెన్సీలు అయినా నకిలీ వే బిల్లులు జారీ చేసినట్లు తేలితే, సంబంధిత ఏజెన్సీని రద్దు చేయడమే కాకుండా, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు- భూగర్భ శాఖ అధికారి హెచ్చరించారు.

ఈ సంయుక్త ఆపరేషన్‌లో జిల్లా గనులు, భూగర్భ శాఖ సర్వేయర్ పట్నాల శ్రీనివాస్, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎంసీ కార్నివాల్

# ముగింపు వేడుకలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28:** నగరంలోని సుబ్రహ్మణ్య మైదానంలో నిర్వహించిన ‘రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ’ (ఆర్ఎంసీ) కార్నివాల్ వేడుకలు ఆదివారం ముగిశాయి. ఆర్ఎంసీ కార్నివాల్ విజయవంతం అయినట్టు నగర కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. రెండు రోజులపాటు కొనసాగిన ఈ కార్నివాల్‌కు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు కుటుంబ సమేతంగా కార్నివాల్‌కు విచ్చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలను ఆస్వాదించారు. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన గేమ్స్, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్, ఆకర్షణీయమైన సెల్ఫీ స్పాట్స్ ప్రజలను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని కమిషనర్ తెలిపారు. నగర వాసులకు వినోదంతో పాటు సామాజిక అనుసంధానం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్నివాల్‌ను నిర్వహించామని, ప్రజల ఉత్సాహంగా పాల్గొనడం కార్యక్రమ విజయానికి నిదర్శనమని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. భవిష్యత్తులోనూ నగర ప్రజలకు ఇలాంటి సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ కృషి చేస్తుందని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు.

## వడిశలేరులో రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పోటీలు

**అనపర్తి( మనసులో మాట) డిసెంబరు 28:** అనపర్తి నియోజకవర్గంలోని రంగంపేట మండలంలో గల వడిశ లేరు గ్రామంలో ఆదివారం రాష్ట్రస్థాయి ఎడ్లబండ్ల పోటీలు, గుర్రం స్వారీ పోటీలు జరిగాయి. జీఎస్ఎల్ ఆసుపత్రి చైర్మన్ గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. వడిశ లేరు లోని గన్ని వారి తోటలో జూనియర్,సీనియర్ విభాగాల్లో ఎడ్ల బండి పోటీలు నిర్వహించారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎడ్ల బండ్ల పోటీల్లో విజేతలకు ద్విచక్ర వాహనాలు, గుర్రపు పరుగు పందెం పోటీల్లో నగదు బహుమతులను విజేతలకు ఇవ్వనున్నట్లు గన్నిభాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అంద జేశారు చేశారు.







## తొలి తిరుపతిలో ముక్కోటి ఉత్తర ద్వార దర్శనాలకు భారీ ఏర్పాట్లు



పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 28.. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం తొలి తిరుపతిలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. శతాబ్దాల చారిత్రిక ప్రాధాన్యత కలిగిన తొలి తిరుపతి క్షేత్రంలో ఉత్తర ద్వారం నుండి శ్రీ శృంగార వల్లభ స్వామిని దర్శించడం ఇక్కడ ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మోయ్యిళ్ల సంధ్య కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ముక్కోటి ఉత్సవాలకు ఏర్పాటులు చేపట్టామన్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఇప్పటికే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తుండగా, ముక్కోటి ఏకాదశి నాడు శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, రవి ఆచార్యులు వివరించారు. ప్రతి ఒక్కరు ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉత్తర ద్వారం నుండి స్వామివారిని దర్శించి ధరించాలని అర్చకులు తెలిపారు. వేలాదిగా తరలి వచ్చే భక్తుల కోసం ఆలయంలో ఉదయం పులిహొర, పిల్లలకు పాలు, మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని అందిస్తామని ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారుద.

## జ్ఞానాన్ని పొందడం కోసం ప్రతి ఒక్కరికి ఒక గురువు అవసరమన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 28:బిక్కవోలు మండలం బలబద్రపురంలో ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో "ట్రూత్ వివేకామృతం" ఆధ్యాత్మిక సంస్థ వార్షికోత్సవాలు సందర్భంగా వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక గురువు శ్రీ వివేకానంద ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా జరుగుతున్న "ఉత్తమొత్తమైన ఉపనిషత్ ఉత్సవ వైదిక వైభవ వేడుక " కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా ఆధ్యాత్మిక గురువు వివేకానంద ని సత్కరించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని సత్కరించిన ఆధ్యాత్మిక గురువు వివేకానంద. ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సనాతన సాంప్రదాయానికి నిలువెత్తు సాక్ష్యంగా, తరతరాలుగా ఋషి సంప్రదాయంగా వస్తున్న ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రాలు వంటి ఆధ్యాత్మిక గ్రంథాలలోని అమూల్యమైన తత్వజ్ఞాన రహస్యాలను, అందరికీ తత్వజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడానికి, శ్రీ వివేకానంద గురుదేవులు శ్రీకృష్ణ భగవానుడు ఉపదేశించిన భగవద్గీతను సరళమైన పద సంపదతో రచించారన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బలభద్రపురం గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకి అంతరాయం

ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 28: సోమవారం మధ్యాహ్నం 2గంటలు నుంచి సాయంత్రం 5గంటల వరకూ ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ఆర్. డి. ఎస్. ఎస్ పనులు నిమిత్తం 11 కేవీ ముమ్మిడివరం ఫీడర్ ను రెండు ఫీడర్లు చెయ్యటానికి కొత్త పోల్స్,లైన్ వేయటానికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. రాంబాబు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు ముమ్మిడివరం, కొత్తలంక, కర్రివానిరేవు, గాడిలంక, అన్నంపల్లి, చింతపల్లి లంక, చిన్న కొత్తలంక, గేదెలంక, కోమనపల్లి, వరగలంక, వడ్డిగూడెం, గోదాసీవారిపాలెం. కావున విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గ్రహించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసినదిగా కోరారు.

# ఆంధ్ర, తెలంగాణ పోలీసుల ఆత్మీయ కలయిక

- కడియం నర్సరీల మధ్య ఎంతో ఉత్సాహంగా
- రాష్ట్రాలు వేరుపడినా కలిసే ప్రయాణం
- 2009 బ్యాచ్ ఎస్ఐ లు ఎందరికో ఆదర్శం



రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28: ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలు విడిపోయాయి పుష్కరకాలం అవుతుంది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్ఐలుగా ఉద్యోగం చేపట్టిన వారు మాత్రం కలిసే ప్రయాణం చేస్తున్నారు. ప్రయాణమంటే ఫోన్లో హలో.. అని పలకరించుకోవడం కాదు. ప్రతి ఏటా ఏదొక చోట కలుసుకుంటున్నారు. కష్ట సుఖాలు పంచుకుంటున్నారు. ఉద్యోగ నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను చర్చించుకుంటున్నారు. వారిలో ఎవరికైనా కష్టం వస్తే ఆదుకుంటున్నారు. ఇంకా పెద్ద కష్టం వచ్చి కాలం చేస్తే ఆ కుటుంబానికి ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తున్నారు. ఈ పోలీసులు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో (2009 బ్యాచ్ ఎస్సైలు)1,140 మంది చేరారు. దాదాపుగా వారంత సీఐలుగా పదోన్నతులు కూడా పొందారు. అయితే రాష్ట్రం విడిపోయినా వీరి బంధం చాలా బలంగా కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కలుస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం తూర్పు గోదావరి జిల్లా కడియం నర్సరీల మధ్యన గల ఓ ఫంక్షన్ హాల్‌లో వారంతా కలుసుకుని సందడి చేశారు. బేగంపేట సీఐ జీ శ్రీనివాస్ తోపాటు పలువురు సీఐల ఆధ్వర్యంలో జరిగింది. వారంతా ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకుంటూ, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ తామంతా గత 15 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కలుసుకుంటున్నామని, మా బ్యాచ్ లో ఎవరికైన వృత్తి, కుటుంబ పరంగా ఎటువంటి ఇబ్బందులు వచ్చినా పరస్పరం సహకరించుకుంటున్నామన్నారు. ఇందుకోసం ఇప్పటి వరకు రూ.రెండున్నర కోట్ల వరకు ఆర్థిక సహాయం చేశామన్నారు. రానున్న కాలంలో పోలీసు కుటుంబాల అభ్యున్నతికి మా వంతు సహకారం అందించడానికి నిశ్చయించామని, విధులలో మరణించిన తోటి అధికారులకు అండగా ఉంటామన్నారు. అలాగే వాళ్ల బ్యాచ్ లో మృతి చెందిన పోలీసు స్నేహితుల ఫొటోలను ప్రదర్శించారు. వారికి నివాళులు అర్పించారు. ఇటీవలి హైదరాబాదు ముద్దాయిల కోసం వెళుతూ కారు ప్రమాదంలో మృతి చెందిన ఆలమూరు ఎసై ఎం అశోక్ కూడా వీళ్ల బ్యాచ్ కు చెందిన వారే. ఈ బ్యాచ్‌లో ఏలూరు రేంజ్ కి సంబంధించి 80 మంది వరకూ సీఐలు ఉన్నారు. అంటే అధిక శాతం వీరే. ఈ ప్రాంతంలో ఉన్న సీఐలు పరిశీలిస్తే అల్లు వెంకటేశ్వరరావు (కడియం), గణేష్ (ధవళేశ్వరం), మురళీ (రాజమహేంద్రవరం వన్ టౌన్), అప్పారావు (3 టౌన్), విజయకుమార్, జేమ్స్ (రాజమహేంద్రవరం సీఐడీ), సిహెచ్ విద్యాసాగర్ (రావులపాలెం రూరల్), దొరరాజు (మండపేట రూరల్), సురేష్ (మండపేట టౌన్), భీమారావు (పి.గన్నవరం), నగేష్ (రాజోలు), వీరబాబు (అమలాపురం టౌన్), ప్రసాద్ (అమలాపురం రూరల్) తదితరులు ఉన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం.. అనేక వార్డులకు శాపం

-రూ. 65 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వాసు



రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28: గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాజమహేంద్రవరం నగరంలోని అనేక డివిజన్లలో అభివృద్ధి కుంటుపడి, ఆ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ధ్వజమెత్తారు. స్థానిక 9వ డివిజన్ ఏవీ అప్పారావు రోడ్డులో రూ. 65 లక్షలతో అభివృద్ధి పనులకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదివారం శ్రీకారం చుట్టారు. సదరు రోడ్డులోని షాలోమ్ చర్చ్ దగ్గర నుంచి ఆ పరిసరాల్లోని డ్రెయినేజీలపై స్లాబ్ లు వేసేందుకు, తదితర అభివృద్ధి పనుల నిమిత్తం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 9వ డివిజన్లోనే సుమారు రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పార్కులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. 9వ డివిజన్ లోనే ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. గత వైసీపీ పాలకులు ఈ ప్రాంతాన్ని విస్మరించారని, ఒక్క రోడ్డు కానీ... డ్రెయినేజి కానీ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో సుమారు రూ. 290 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజా అవసర పనులు కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గత పాలకులు ప్రజలకు అవసరమైన పనులు మానేసి ఆడంబరాలకు వెళ్లి ప్రజాధనం దుర్వినియోగం చేసి అనాలోచిత పనులు చేపట్టారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏమి కావాలో ఆ పనులే చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే మన లక్ష్యం కావాలి - చురుకైన కార్యకర్తలకు మరింత ప్రోత్సాహం
- ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేసిన మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం



రామచంద్రపురం(మనసులో మాట) డిసెంబర్ 28.. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ పునాదులని, కష్టపడుతూ చురుకుగా పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రశంసా పత్రాలు ఇచ్చి మరింత ప్రోత్సహించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించడంలో నాయకులు, కార్యకర్తలు పోటీపడాలన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో కొనసాగాలని ప్రోత్సహిస్తూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జి లతోపాటు పలువురు కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజా రంజక పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల మన్ననలు పొందామన్నారు. ఇదే స్ఫూర్తితో అందరినీ సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతంకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్, కాజులూరు, కే గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, చవ్వాకుల నారాయణమూర్తి, మేడిశెట్టి రవికుమార్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, గరికపాటి సూర్యనారాయణ, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు , దిగుమర్తి వీరబాబు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిల భారత 18వ మహాసభల ప్రచార జాతా ప్రారంభం

జనవరి 4 ఛలో విశాఖకు పిలుపు - సీఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషుబాబ్జి



కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 28.. ఈనెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆటో ప్రచార జాతాని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు ఎరుబండి చంద్రావతి సహాయ కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ మాట్లాడుతూ 1970 మే 30 కార్మికవర్గ ఐక్యత కోసం సిఐటియు ఏర్పడి నేటికీ 55 ఏళ్ళు పూర్తిచేసుకుందని ఆంధ్రప్రదేశ్లో మొదటిసారి జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మిక వర్గ పోరాటాలలో కాకినాడ జిల్లాకు భారత దేశానికి ప్రత్యేక స్థానం ఉందని, చికాగో పోరాటానికంటే 24 ఏళ్ల ముందే హౌరా రైల్వే కార్మికులు 8 గంటల పనిదినం కోరుతూ మొట్టమొదటి సమ్మె చేసిన విషయాన్ని గుర్తుచేశారు. స్వాతంత్ర సంగ్రామ పిలుపుని అందుకుని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ కార్మిక వర్గం చేసిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను స్వతంత్ర పోరాటంలో ఏ పాత్రలేని బీజేపీ ఆరెస్సెస్ మోడీ ప్రభుత్వం తొలగిస్తానంటే ఏ ఒక్క కార్మికుడు చూస్తూ ఊరుకోడని హెచ్చరించారు. జనవరి 4న ఛలో విశాఖకు వేలాదిగా కార్మికవర్గం కాకినాడ నుండి తరలి రావాలని ఈ మహాసభల అనంతరం మోడీ తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ కోశాధికారి మలకా రమణ ఉపాధ్యక్షులు కే సత్తిరాజు వర్కింగ్ కమిటీ సభ్యులు పలివేల వీరబాబు మేడిశెట్టి వెంకటరమణ టి.రాజా అప్పారావు మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్ కాకినాడ నగర అధ్యక్ష కార్యదర్శులు స్వామి వర్మ చంద్రరావు చెక్కల వేణి తదితరులు పాల్గొన్నారు.



## ముద్రగడ పద్మనాభం ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి

అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 28: కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం ని, అలాగే వారి తనయుడు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త ముద్రగడ గిరి ని ఆదివారం ఉదయం కిర్లంపూడిలోని వారి నివాసంలో, అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కుమారుడు, ప్రముఖ యూరాలజిస్ట్, గౌతమ్ యూరాలజీ కిడ్నీ సెంటర్ అధినేత డాక్టర్ సత్తి గౌతమ్ రెడ్డి, వేంద్ర గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు కోసూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరాజు సేవలు మరువలేనివి

ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం




ముమ్మిడివరం(మనసులో మాట )డిసెంబరు 28 : మురమళ్ళ మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు దివంగత నడింపల్లి శ్రీనివాసరావు సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పేర్కొన్నారు. శ్రీనివాసరాజు 16వ వర్ధంతిని ఆదివారం ఐ పోలవరం మండలం మురమళ్ళలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పేదలకు, ఆపదలో ఉన్నవారికి శ్రీనివాసరాజు అందించిన సేవలు, ముమ్మిడివరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్ఠానికి చేసిన కృషిని వక్తలు గుర్తు చేశారు. జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి మాట్లాడుతూ 2006లో వచ్చిన వరదల్లో చిక్కుకుపోయిన వారికి శ్రీనివాసరాజు అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. అమలాపురం కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించి ఆ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, కిమ్స్ ఆసుపత్రి చైర్మన్ చైతన్య రాజు, ముమ్మిడివరం మాజీ ఎంపీపీ పి చిట్టి రాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు శాఖ సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల భవనాలకు శంకుస్థాపన

- ప్రతీ విద్యార్థికి మెరుగైన విద్య అందిస్తాం-ఎంపీ హరీష్



ముమ్మిడివరం, (మనసులో మాట) డిసెంబరు 28: కెనరాబ్యాంక్, సి.ఎస్.ఆర్ నిధులతో నూతనంగా నిర్మించనున్న ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతుల భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేసిన అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్,ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, కెనరా బ్యాంక్ ప్రతినిధులు కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చాకా విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం లో ప్రతీ కుటుంబంనుండి అత్యుత్తమ విధ్యార్థులు తయారవ్వాలని, చదువుకున్న ప్రతీ ఒక్కరికీ ఉపాధి కల్పించాలనే ద్యేయంతో పనిచేస్తున్నామని ఎంపి హరీష్ మాదుర్ పేర్కొన్నారు. రాష్ట్రం లో అన్ని ప్రాంతాలు అభివృద్ధి కి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారం తో ముందుకువెళ్తుందన్నారు. ఎమ్మెల్యే సుబ్బరాజు మాట్లాడుతూ అభివృద్ధి కోసం ప్రభుత్వ కృషికి దాతలు సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. కాలేజీ నిర్మాణానికి 25 లక్షలు విరాళం ప్రకటించిన ఆనంద గ్రూప్ చైర్మన్ విశ్వనాదరాజు ను వక్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద,గుత్తుల సాయి, చెల్లి అశోక్, గోలకోటి దొరబాబు,దొమ్మేటి రమణ కుమార్,తాడి నరసింహారావు, దాట్ల బాబు,తాడి జానకిరామ్, మాదాల బుజ్జి, చిక్కాల అంజిబాబు లతో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కాకినాడ పోర్టులో భారీ శుభ్రత



కాకినాడ( మనసులో మాట) డిసెంబర్ 28.. కాకినాడ పోర్టులోని భారీ స్థాయిలో యాంకరేజ్ పోర్ట్ క్లీనింగ్ ఆపరేషన్ విజయవంతంగా ఆదివారం ఉదయం నిర్వహించారు. కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏపీ మారిటైమ్ బోర్డు సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శుభ్రత కార్యక్రమం తెల్లవారు జాము నుంచే నిర్వహించారు.ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గాదం చంద్రశేఖర్ (మహేష్) మాట్లాడుతూ కాకినాడ పోర్టులో ఎక్కడ చూసినా అపరిశుభ్రత నెలకొని ఉందని అందువలన శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించాలని అన్ని సంఘాల వారితో అనుకోవడం వల్ల ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. పోర్టు పరిశుభ్ర పరిచే కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని మహేష్ అన్నారు. ఈ శుభ్రత కార్యక్రమంలో కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ స్టీవెడోర్స్ అసోసియేషన్ స్టీమర్ ఏజెంట్లు షోర్ వర్కర్స్ యూనియన్ హెచ్ఎంఎస్ బార్జ్ వర్కర్స్ యూనియన్ తవ్వింగ్ వర్కర్స్ యూనియన్ తవ్వింగ్ మాస్టర్స్ అసోసియేషన్ స్టీవెడోర్ వర్కర్స్ యూనియన్ లారీ వర్కర్స్ యూనియన్ సర్వేయర్లు షిప్ చాండ్లర్స్ తదితరులు సమర్థవంతంగా పాల్గొన్నారు. పోర్టు పరిసరాల పరిశుభ్రత భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.



## నేడు యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక


**అమలాపురం( మనసులో మాట) డిసెంబరు 28:** ఈనెల 29వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం జిల్లాస్థాయిలో స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు యధావిధిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కా రానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టను న్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అమలాపురం( మనసులోమాట) డిశంబరు 28 :** అమలాపురం స్థానిక గడియార స్తంభం సెంటర్ లో నియోజకవర్గ కన్వీనర్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాసరావు పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెసు పార్టీ నాయకులు దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సుభాషిని మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని నాయకులు అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులందరూ గట్టిగా కృషి చేయాలని అన్నారు. అనంతరం నాయకులు స్వీట్లు బిస్కెట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ముషి ణి రామకృష్ణారావు, ఏఐసీసీ మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా బీసీ నాయకులు కుడిపూడి శ్రీనివాసరావు, రూరల్ మండలం అధ్యక్షులు ఏలేశ్వరం రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుగ్గు ప్రసాద్ , మహబూబ్ షకిలా, పేరి శర్మ, జోగి అర్జున్ రావు, వస్కా బాబు, అరిగిరి శ్రీరామ్మూర్తి పట్టణ కార్యదర్శి ముల్లేటి వెంకటేశ్వరరావు, అయితా బత్తుల కుమార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ ను కలిసిన చిట్టూరి



**అయినవిల్లి (మనసులో మాట) డిసెంబరు 28 :** తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో ఆదివారం జరిగిన కమ్మ సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని అంబాజీపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజలకు వివరించాలన్నారు. అలాగే అంబాజీపేట మార్కెట్ యార్డ్ నుండి రైతులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రైతుకు గిట్టుబాటు ధర అందేలా వ్యవసాయం చేయడానికి సులభతరమైన యాంత్రికరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని బ్రహ్మం చౌదరి ఈ సందర్భంగా పేర్కొన్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

# అపర భగీరథుడు కాటన్ దొర

### - విగ్రహ ఆవిష్కరణ సభలో మంత్రి వాసంశెట్టి సుభాష్



**కాజులూరు (మనసులో మాట) డిసెంబరు 28..** రైతుల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన అపర భగీరథుడు కాటన్ దొర అని ఆయన సేవలకు గుర్తుగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని మంత్రి సుభాష్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ప్రజాప్రతినిధులు, రైతులు, మేధావులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజల సమక్షంలో ఉత్సాహంగా జరిగింది. ఆదివారం కే గంగవరం మండలం మసకపల్లి గ్రామంలో బ్రహ్మపురి సహకార సంఘ%శీ% వద్ద రైతుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన కాటన్ దొర విగ్రహాన్ని సహకార సంఘం అధ్యక్షుడు గెద్దం పల్లపురావు ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, కాటన్ దొర గోదావరి జిల్లాల రైతాంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సాగునీటి కోసం నిరంతరం శ్రమించి, రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాటన్ దొర అని పేర్కొన్నారు. భగీరథుడు గంగను భూమికి తెచ్చినట్లే, కాటన్ దొర నీటిని పొలాలకు తీసుకువచ్చారని, అందుకే ప్రజలు ఆయన్ని అపర భగీరథుడిగా గౌరవించారని తెలిపారు.

కాటన్ దొర చేసిన త్యాగాలు నేటి తరాలకు ఆదర్శమని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఆయన చేసిన కృషి నేటి అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకమని అన్నారు. యువత కాటన్ దొర జీవితం నుంచి సేవాభావం, సామాజిక బాధ్యతలను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.

విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు కాటన్ దొర సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలు కొనసాగినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ విగ్రహం రైతుల పోరాటాలకు, వారి హక్కుల సాధనకు ప్రతీకగా నిలుస్తుందని వారు అన్నారు.

మొత్తంగా, అపర భగీరథుడు కాటన్ దొర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం రైతు చైతన్యాన్ని మరింత బలోపేతం చేసే సంఘటనగా నిలిచింది. ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూ కొనసాగుతాయని పలువురు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు వాసంశెట్టి సత్యం, తూర్పు డెల్టా నీటి ప్రాజెక్టు అధ్యక్షుడు మురారిశెట్టి సునీల్ కుమార్, డిసిసి బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి, జనసేన రామచంద్రపురం ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ రామచంద్రపురం మార్కెట్ కమిటీ చైర్మన్ రీశ్వంత్ రాయ్ కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాల రాజు కోలంక మాజీ సహకార సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రామచంద్రరాజు కోలంక సహకార సంఘం అధ్యక్షుడు బొండా వెంకట నరసింహనాయుడు , కాజులూరు డిసి లకాని కృష్ణ చైతన్య , బొండా వెంకన్న , రేవు శ్రీను , చిర్రా రాజకుమార్, శివల డిసి సుబ్రహ్మణ్యం , కూళ్ల డిసి ఎనుముల గోపాలకృష్ణ, స్థానిక సహకార సంఘం పర్సన్స్ చోడి ఆదిలక్ష్మి, కోరాటి కనకదుర్గ,పిఎసిఎస్ సీఈవో ఈశ్వరుడు, బ్రహ్మపురి సర్పంచ్ సాగి కనకదుర్గ, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు సత్తిబాబు రాజు ,చల్లగుండ్ల గోపాలకృష్ణ పేకేరు బాబ్జి విగ్రహ దాతలు , పెద్ద ఎత్తున రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల సమర్ధ అమలుకు సిటిజన్ ఈ-కేవైసీ తప్పనిసరి

### -ప్రజల్లో అవగాహన పెంచి, క్షేత్ర స్థాయిలో అధికారులు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో, సమర్థవంతంగా అందాలనే లక్ష్యంతో తూర్పుగోదావరి జిల్లాలో సిటిజన్ ఈ-కేవైసీ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యంతో పాటు క్షేత్ర స్థాయిలో అధికారుల బాధ్యతాయుతమైన చర్యలు కీలకమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,48,969 సిటిజన్ ఎకేవైసీలు ఉండగా, ఇప్పటి వరకు 43,306 మాత్రమే పూర్తయ్యాయని, ఇంకా 1,05,663 (సుమారు 71 శాతం) ఈ-కేవైసీలు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యంగా రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ల పరిధిలోని పలు మండలాలు, మున్సిపాలిటీల్లో పెండెన్సీ అధికంగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో రాజమహేంద్రవరం అర్బన్, రాజమహేంద్రవరం రూరల్, కడియం, సీతానగరం, రంగంపేట తదితర ప్రాంతాల్లో ఈ-కేవైసీ పెండెన్సీ 70 శాతం పైగా ఉన్నట్లు తెలిపారు. అలాగే కోవ్వూరు డివిజన్‌లో కోవ్వూరు అర్బన్, గోపాలపురం, ఉండ్రాజవరం, తాళ్లపూడి, దేవరపల్లి మండలాల్లో కూడా అధిక శాతం ఈ-కేవైసీలు ఇంకా పూర్తి కాకపోవటం వల్ల ప్రభుత్వ పథకాల అమలుపై ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు.




ఈ నేపథ్యంలో ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సిటిజన్ ఈ-కేవైసీ అప్‌డేట్ చేయని పక్షంలో తల్లికి వందనం, రైతు భరోసా, ఆటో డ్రైవర్ సేవలో పథకాలు, రైస్ కార్డు సంబంధిత సేవలు, దీపం పథకం గ్యాస్ సబ్సిడీతో పాటు కుల, ఆదాయ తదితర ధృవీకరణ పత్రాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అదే విధంగా బయోమెట్రిక్ ఆథెంటికేషన్ విఫలమై ప్రభుత్వ పథకాల ధృవీకరణ ప్రక్రియ నిలిచిపోయే ప్రమాదం కూడా ఉందని స్పష్టం చేశారు.

ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేసి ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా సంప్రదించి సిటిజన్ ఈ-కేవైసీ ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సమీప గ్రామ లేదా వార్డు సచివాలయాలను సంప్రదించి వెంటనే సిటిజన్ ఈ-కేవైసీ అప్‌డేట్ పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు.

జిల్లాలో ఈ-కేవైసీ పెండెన్సీ వివరాలు (శాతం).. రాజమహేంద్రవరం డివిజన్ (పెండెన్సీ: 72 శాతం), రాజమహేంద్రవరం అర్బన్ 82.6 శాతం, రాజమహేంద్రవరం రూరల్ 71.8 శాతం, రాజానగరం 57.9 శాతం, సీతానగరం 73.0 శాతం, కోరుకొండ 62.5 శాతం, బిక్కవోలు 63.6 శాతం, కడియం 79.1 శాతం, రంగంపేట 69.3 శాతం, అనపర్తి 65.1 శాతం, గోకవరం 58.9 శాతం. కోవ్వూరు డివిజన్ (పెండెన్సీ 69 శాతం) దేవరపల్లి 74.6 శాతం, ఉండ్రాజవరం 75.7 శాతం, గోపాలపురం 79.3 శాతం, నల్లజర్ల 68.7 శాతం, కొవ్వూరు రూరల్ 70.9 శాతం, తాళ్లపూడి 76.3 శాతం, కొవ్వూరు అర్బన్ 83.5 శాతం, చాగల్లు 62.2 శాతం, నిడదవోలు అర్బన్ 76.2 శాతం, నిడదవోలు రూరల్ 50.4 శాతం, పెరవలి 38.1 శాతం పెండెన్సీ ఉన్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు. ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు సిటిజన్ ఈ-కేవైసీ కీలకమైన అంశమని, ప్రజల సహకారంతో పాటు క్షేత్ర స్థాయిలో అధికారులు వేగవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు.


# పల్లంకుర్రులో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి





**అమలాపురం (మనసులోమాట) డిశంబరు 28:** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లంకుర్రు గ్రామంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాన్ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అందులో భాగంగా పల్లంకుర్రు గ్రామంలో ఈ విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించామని ఎంపి పేర్కొన్నారు. ఈ విద్యుత్ ఉప కేంద్రం వల్ల చుట్టు ప్రక్కల గ్రామాలకు విద్యుత్ వోల్టేజీ సమస్యలు తీరతాయన్నారు. అలాగే ప్రజలకు భవిష్యత్తులో నాణ్యమైన, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే బుచ్చిబాబు తో కలిసి కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# జగ్గంపేటలో కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 28..** జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి రూపం ఉక్కు మహిళ, భారతరత్న ఇందిరాగాంధీ విగ్రహానికి స్థానిక అంబేద్కర్ నగర్ నందు పూలమాలలతో అలంకరించి కాంగ్రెస్ పార్టీ వర్ధిల్లాలి అని నినదించారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ 1885 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి లక్షల మంది బలి దానాలతో భారతదేశానికి బ్రిటిష్ బానిసత్వం నుండి స్వాతంత్రం తీసుకొచ్చిందని కొనియాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గా మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి ఎంతోమంది మహనీయులు వారి సేవలందించి స్వతంత్ర భారతదేశ మునుగడకు బాటలు వేశారన్నారు. కుల మత వర్ణ లింగ బేధాలు లేని ఆలోచన విధానం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని, అన్ని మతములకు సమాన హక్కును కల్పించే లౌకికవాదం కాంగ్రెస్ పార్టీ మూల విధానమని శివ గణేష్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశాన్ని కాపాడగలిగేది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల మాత్రమే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిసిసి సభ్యుడు జగ్గంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, ఏపీ సీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ, బ్లాక్ వన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి వెంకటరత్నం అనే చిన్నారి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జోడ చైతన్య మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు



## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దాట్ల

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 28:** ముమ్మిడివరం 8వ వార్డులో ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా రూ. 32 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు ఆదివారం శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ లాడ్స్ నిధులతో నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తోందని, సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే గ్రామాలు, వార్డుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రతి అభివృద్ధి పని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి , మాజీ శాసనసభ్యుడు చెల్లి వివేకానంద , ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం( మనసులోమాట) డిశంబరు 28 :** అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలో ఎమ్మెల్యే ఆనందరావు క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేసారు. 57 మంది లబ్ధిదారులకు 33 లక్షల 50 వేల రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు 457 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 34 లక్షల రూపాయల చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. అనారోగ్య సమస్యలతో వైద్యం పొంది ఆర్థికంగా భారం పడిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థికంగా అండగా నిలవడం లబ్ధిదారులకు ప్రాణదాత వంటివారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆనందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, DCMS ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, కంకటల రామం, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, యెడిద శ్రీను, పెచ్చెట్టి విజయలక్ష్మి, అరిగెలా నానాజీ, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోలకోటి చిన్న, నియోజకవర్గ SC సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరరావు, పచ్చిమాల ఏడుకొండలు, కర్రి రామస్వామి, అయితాబత్తుల అజయ్ సింగ్, పలచోళ్ళ పద్మనాభం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్నోలో ఉత్తర ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యను కలిసి కంబాల

- కంబాల విశేష సేవలను కొనియాడిన కేశవ్ ప్రసాద్ మౌర్య
- ఎయిర్ పోర్ట్ లో కంబాల కు ఘన స్వాగతం







**గోకవరం ( మనసులో మాట ), డిసెంబర్ 28 :** ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యను ప్రముఖ ఆధ్యాత్మిక, ధార్మికవేత్త, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కలిశారు. కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రత్యేక ఆహ్వానం మేరకు లక్నోలోని ఆయన అధికారిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు కేశవ్ ప్రసాద్ మౌర్యను శాలువాతో సత్కరించి, పాండురంగ స్వామి వారి విగ్రహాన్ని బహుకరించారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సంస్థను స్థాపించి మూడేళ్లుగా గిరిజన ప్రాంతమైన రంపచోడవరం నియోజకవర్గం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల్లో శిథిలావస్థలో ఉన్న ఆలయాలు, నూతన ఆలయాల అభివృద్ధి, చేపట్టిన ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు, బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజల అభ్యున్నతకు నిరంతరం చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి కంబాల శ్రీనివాసరావు ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యకు వివరించారు. అలాగే మూడు నియోజకవర్గాల్లో పార్టీ అభివృద్ధికి చేసిన, చేస్తున్న కార్యక్రమాలు తదితర అంశాల గురించి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు పేద ప్రజలు, సమాజానికి అందిస్తున్న విశేష సేవలను కేశవ్ ప్రసాద్ మౌర్య కొనియాడారు. ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. ఉత్తరప్రదేశ్ లక్నో నుంచి ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరం ఎయిర్ పోర్ట్ కి చేరుకున్న కంబాల శ్రీనివాసరావుని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు ఘన స్వాగతం పలికారు



# నేటి నుంచి కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్ ప్రారంభం

- 'మీకోసం' పీజీఆర్ఎస్ వేదికతో పాటు భూమి సమస్యలకు ప్రత్యేక పరిష్కారం
- సోమవారం యథాతథంగా పీజీఆర్ఎస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, సీసీఎల్‌ఏ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జారీ చేసిన సూచనల మేరకు పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్) సెషన్లలో ముఖ్యంగా భూమి సంబంధిత ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ క్లినిక్‌ను రాజమహేంద్రవరంలోని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నేడు (సోమవారం) ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ క్లినిక్ లు ఇకపై ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీ కోసం (పీజీఆర్ఎస్)' కార్యక్రమంతో పాటు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు, రాజమహేంద్రవరం, కొవ్వూరు ఆర్డీఓ లు నేటి నుండి ప్రతి సోమవారం ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు ల్యాప్‌టాప్, కంప్యూటర్ ఆపరేటర్, అవసరమైన రెవెన్యూ రికార్డులతో తప్పని సరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

**యథాతథంగా పీజీఆర్ఎస్..**

'మీ కోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక వివరాలు నేడు (సోమవారం) జిల్లా కలెక్టరేట్ నుంచి డివిజన్, మండల, మున్సిపల్ , గ్రామ, వార్డు సచివాలయాల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత డిప్యూటీ తహశీల్దార్, రీ–సర్వే డిప్యూటీ తహశీల్దార్‌లు మండల స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపడతామన్నారు.

ప్రజలు తమ వినతులను Meekosam.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, అలాగే నమోదు చేసిన అర్జీల స్థితిగతులు తెలుసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమాచారం పొందవచ్చని తెలిపారు.

**వాట్సప్ గవర్నెన్స్ – 'మన మిత్రా' యాప్ ద్వారా పౌర సేవలు..**

ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందించేందుకు 9552300009 వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్రా' యాప్ ద్వారా 36 ప్రభుత్వ శాఖలకు చెందిన 700కు పైగా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకొని ప్రభుత్వ సేవల ప్రయోజనాలను పొందాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు.

# నేడు వాడపల్లి ఆలయ చైర్మన్గ గా ముదునూరి వెంకటరాజు, పాలకమండలి ప్రమాణ స్వీకారం



**కొత్తపేట(.మనసులో మాట ) డిసెంబర్ 28..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, 17 మంది పాలక మండల సభ్యులు ఎక్స్ అఫీషియల్ మెంబర్లు ఇద్దరు,సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్ల సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం జరుగునని తెలిపారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సభ్యులు గంగావరపు పద్మావతి, కాసా చాముండేశ్వరి, పెండెం కుమారి, పెండ్యాల భవాని, సరిళ సరిత, ఏపుగంటి విజయ కుమారి, యల్లమెల్లి చంద్రకుమారి, దాలిపర్తి శ్రీలక్ష్మి, గోసాల అప్పలనరస, చలమూరి రాంబాబు, కొల్లుబోయిన శ్రీనివాసరావు, సలాది నాగేశ్వరరావు, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, కొండపల్లి రామచంద్రరావు, శిష్టా సూర్య కుటుంబరావు, ప్రత్యేక ఆహ్వానితులు మస్కపల్లి త్రిమూర్తులు, ఎక్స్ అఫీషియో సభ్యులు వాడపల్లి సుందర శేష తరం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ లేకుంటే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేది కాదు

- బ్రిటిష్ వారికి తొత్తులుగా వ్యవహరించిన వారే దేశాన్ని పాలిస్తున్నారు
- గాంధీజీని రెండవ సారి చంపిన 2వ గాడ్సే మోదీ
- ఘనంగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం
- పార్టీకి అంకిత భావంతో పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సన్మానం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 149వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీ ఆధ్వర్యంలో ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీ, పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆరిగల అరుణ కుమారి, ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు రఫీ ఉల్లా బేగ్, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కాకర్ల హరిబాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చామర్తి లీలావతి, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, రాజానగరం అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, పీసీసీ సభ్యుడు బెజవాడ రంగారావు, జిల్లా ఎస్సీ కమిటీ చైర్మన్ శాఖ పుల్లారావు, కడియం నియోజకవర్గం కోఆర్డినేటర్ జేటీ రామారావు, జిల్లా కోశాధికారి వెలగ రామకృష్ణ, దేవరపల్లి మండల అధ్యక్షుడు పాక చిన్నబ్బాయి, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్, ఇజ్జరవుతు సత్యనారాయణ, జిల్లా లింగ్విస్టిక్స్ అధ్యక్షుడు కిషోర్ జైన్, డీసీసీ ఉపాధ్యక్షుడు దేవత సుధాకర్, ప్రభాకర్ చౌదరి, ఎస్సీ సెల్ చైర్మన్ జాలా నటరాజ్, గుండపు యేసు, కోకా వేగానందం ఆనంద్ కుమార్, చింతాడ వెంకటేశ్వరరావు, దోసపాటి సత్య ప్రసాద్, పాకా సురేష్, వమ్మరవల్లి రవి ప్రకాష్, డాక్టర్ కే బాబు వేణుగోపాల్ వమ్మరవెల్లి సత్య వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కాంగ్రెస్ పార్టీ జెండాను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లేకుంటే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేది కాదన్నారు. ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సముపార్జనకు కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసి కొందరు నాయకులు తమ ఆస్తులను కూడా పోగొట్టుకున్నారని వివరించారు. బ్రిటిష్ వారికి తొత్తులుగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులు ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీని చంపిన వ్యక్తి గాడ్సే అయితే, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చిన ప్రధాని మోదీ రెండవ గాడ్సే గా టీకే అభివర్ణించారు. జనవరి 5వ తేదీ నుంచి దేశ వ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం మార్చడాన్ని నిరసిస్తూ ఉద్యమం చేపడతామని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వలన ఒక్కొక్క రాష్ట్రానికి రూ 5 వేల కోట్లు భరించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఎంపీ పురందరేశ్వరికి ఏ పార్టీ వలన కేంద్ర మంత్రి పదవి వచ్చిందో ఆమె గ్రహించాలని సూచించారు. రాజమండ్రికి గెస్ట్ ఆర్టిస్ట్ ల వచ్చి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పత్రికా ప్రకటన ఇస్తున్న ఇద్దరినీ సస్పెండు చేస్తామని అన్నారు. పార్టీలో చీడపురుగుల్ని కొనసాగడానికి అవకాశం లేదని హెచ్చరించారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడంతో పాటు, రాష్ట్రంలో షర్మిళా రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు ప్రాణంగా పెట్టి, ఆస్తులను ధారపోసి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 140 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏ పార్టీ ఉద్భవించినా కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిందేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కువగా పాలన చేసిన ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అని అన్నారు. దేశం అభివృద్ధి ఆయన పాలనలోనే జరిగిందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ జూడో యాత్ర దేశ వ్యాప్తంగా చేశారని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కార్యదర్శి అరిగెల అరుణ్ కుమారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేర్లు మార్చి బీజేపీ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. బ్రిటీష్ వారిని దేశం నుంచి ఎలా తరిమికొట్టామో బీజేపీ ప్రభుత్వాన్ని కూడా అలాగే దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కాకర్ల హరిబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉందని, ఇటువంటి బీజేపీని తరిమి కొట్టడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఉద్యమించాలని, కాంగ్రెస్ పార్టీ ఉద్దేశాలను గ్రామ ప్రజల్లోనికి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని అన్నారు.

**సీనియర్ లకు ఘన సన్మానం..**

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేసిన సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి ఎంతో కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు అయిన బాలేపల్లి మురళీ, అరిగెల అరుణకుమారి, రఫీ ఉల్ల బేగ్, కాకర్ల హరిబాబు, మోతా శారద, చామర్తి లీలావతి, డాక్టర్ వడయార్, వెలగ రామకృష్ణ, ఇజ్జరౌతు సత్యనారాయణ, చింతాడ వెంకటేశ్వరరావు, బత్తిన చంద్రరావు లకు శాలువా కప్పి, మెమెంటో ఇచ్చి, పుష్ప గుచ్ఛం, పూలదండతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మాట్లాడుతూ అందరూ ఇష్టపడి, కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని 2029లో దేశంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోకి తీసుకొచ్చి, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ షర్మిళా రెడ్డి ముఖ్యమంత్రి చేయడమే, సంకల్పంగా పెట్టుకుని ముందుకు సాగుతామని వక్తలు ప్రతిజ్ఞ చేశారు.


## 18 నెలల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా

# ముందుకు నడిపించాం

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బాగా నిర్వహించిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాల అందజేత.
- ఆలమూరు తెదేపా మండల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట (మనసులో మాట )డిసెంబర్ 28..** వైసిపి ప్రభుత్వ అరాచక, అవినీతి, అసమర్థ పాలనలో రాష్ట్రం అన్ని విధాల అట్టడుగుకు పోయిందని, కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం చెముడులంకలో జరిగిన ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ పదవులు పొందిన వంటిపల్లి సతీష్, వక్కపట్ల సువర్చల, వాడపల్లి ఆలయ పాలకమండలి సభ్యునిగా ఎన్నికైన సలాది నాగేశ్వరరావు లను సన్మానించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బాగా నిర్వహించిన కార్యకర్తలకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి అందిన ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలకు ఎదురొడ్డి తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పోరాడిన తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారందరికీ తప్పకుండా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కారణంగా రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయని, కూటమి అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క వ్యవస్థను గాడిలో పెట్టుకుంటూ వస్తున్నామన్నారు. కనీసం రహదారుల గుంతలు అయినా పూడ్చలేని వైసీపీ పాలన నుంచి విముక్తి పొంది నేడు ప్రధాన రహదారులతో పాటు, గ్రామాల్లో డ్రైనేజీలు, సిసి రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధిలో దూసుకుపోతున్నామన్నారు. పుష్కరాలు కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించే విధంగా ఆలయాల అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలోని పార్టీలన్నీటిని నాయకులను కలుపుకొని ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానం కూటమి గెలిచేలా సత్తా చాటాలన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వం మీద పాజిటివ్ గా ఉన్నారని, ఆ పాజిటివ్ వాతావరణాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేను ఎమ్మెల్యే అవ్వడం మాత్రమే కాదు నాతోపాటు మీరంతా సర్పంచ్ లు,ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా ప్రజా మద్దతు సాధించి పదవులు పొందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఉపాధి కల్పనకు ఎంతగానో కృషి చేస్తున్నామని,ఎమ్ ఎస్ ఎమ్ ఈ సదస్సులు నిర్వహించామని డ్వాక్రా మహిళలు, యువత స్వయం ఉపాధికి సంబంధించిన ఆలోచన చేస్తే సబ్సిడీ రుణం అందేలా అవగాహన కోసం రావులపాలెం లో కార్యాలయం ఏర్పాటు జరిగిందన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముఖ్యంగా డ్వాక్రా సంఘాల సభ్యులు, యువత స్వయం ఉపాధి బాటలో ముందడుగు వేయాలన్నారు. క్రిస్మస్ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న పాస్టర్ లందరికీ నెలకు రూ.5వేల చొప్పున ఒకేసారి 12 నెలలకు గాను రూ. 60వేలు జమ చేయడం జరిగిందన్నారు. ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నామన్నారు. గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం చేస్తున్నామన్నారు. ప్రతినెలా జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నాయకులు అందరూ పాల్గొనాలని సూచించారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో పారిశుద్ధ నిర్వహణ సక్రమంగా జరిగేలాగా చూడాలన్నారు.



# జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన పథకానికి రూ. 5వేలు విరాళం

**కొత్తపేట (మనసులో మాట) డిసెంబర్ 28..** ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించే అన్నదాన పథకానికి రాజమండ్రి కి చెందిన ముత్య శ్రీలక్ష్మి మోహర్ గాయత్రి, రూ, 5వేలు116 విరాళాన్ని ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తికి అందజేశారు దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి, ఆలయ విశిష్టత తెలిపి స్వామి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, వేద పండిట్ ఫణి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# విరిగిన కాల్వ గేట్.. వృధాగా పోతున్న పంట నీరు





**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 28..** మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో గల బ్యాంక్ కెనాల్ నుండి కొండయ్య చానెల్ కు సాగు నీరు విడుదల కు ఉపయోగించే కంట్రోలింగ్ తలుపులు నీటి ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో బ్యాంక్ కెనాల్ నుండి దిగువు పంట పొలాలకు వెళ్లాల్సిన నీటి ప్రవాహం తగ్గి ఆ నీరు కొండయ్య చానెల్ నుండి నీరు వృథాగా డ్రైనేజీలో కి ప్రవహిస్తుంది. ఈ విషయం ఇరిగేషన్ అధికారులు, నీటిసంఘం నాయకులు నీటి ప్రవాహనికి ఆనకట్ట వేసేలా చేసే ప్రయత్నం లో పడ్డారు. అందిలో భాగంగా సర్వే కర్రలు వేసి ఇసుక బస్తాలతో నీటిని ఆపే ప్రయత్నం చినప్పటికీ ప్రవాహం ఎక్కువ గా ఉన్నందున ఉధృతి కి ఇసుక బస్తాలు అన్నీ కొట్టుకుపోయాయి. వేసవి లో కాలువలు కట్టి, నీటిని విడుదల చేసే మధ్య ఇరిగేషన్ అధికారులు కాలువ గేట్స్ కి కనీస మారామత్తులు జరపాకపోవడం వల్ల ఈ నష్టం ఏర్పడింది. ఎప్పుడో బ్రిటిష్ హాయం లో నిర్మించిన ఈ గేట్లు రిపేర్లు చేయాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు. తెలిసిన కపిలేశ్వరపురం ఎంపీపీ జుత్తుక వెంకటలక్ష్మిస్థానిక వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తో కలిసి వంతెన దిగువున తలుపులు కొట్టుకుపోయిన కొండయ్య చానెల్ ను ఆదివారం పరిశీలించారు. రెండు రోజులుగా బ్యాంక్ కెనాల్ నుండి కొండయ్య చానెల్ గుండా డ్రైనేజీలో నీరు వృథాగా కలుస్తున్నను సంబధిత అధికారులు గాని, స్థానిక ప్రజాప్రతినిధులు గాని స్పందించక పోవడం శోచనీయం అని ఎంపీపీ జుత్తుక వెంకటలక్ష్మి, మండల ఆర్ టి ఐ కన్వీనర్ పిప్పర సంపత్ రావు లు అక్కడే నెలకొల్పిన కాటన్ దొర విగ్రహం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొండయ్య చానెల్ కు కొత్త తలుపులు అమర్చి, నీటి వృధాను అరికట్టాలని ప్రభుత్వ నేతలను కోరారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 28 :** మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రేడియో ద్వారా ప్రసంగించే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మండల కేంద్రమైన గోకవరంలోని తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద టీవీలో ప్రత్యక్షంగా తిలకించారు. ప్రతి నెల చివరి ఆదివారం సీఎండీ లే అవుట్ లో యధావిధిగా మన్ కి బాత్ కార్యక్రమాన్ని తిలకించడం జరుగుతుందన్నారు. నరేంద్ర మోడీ 129 ఎపిసోడ్ ను కంబాల శ్రీనివాసరావు పిలుపు మేరకు మండలంలోని ప్రతి బూత్ లో మాన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు

# పట్టుబడ్డ పేకాటరాయుళ్ళు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 28** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగ్గంపేట గ్రామంలో టవర్ కాలనీ ఏరియాలో పేకాట రాయుళ్ల మీద జగ్గంపేట పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదుగురు పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేసి 5600రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. జగ్గంపేట టవర్ కాలనీ ఏరియాలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో జగ్గంపేట ఎస్.ఐ రఘునందన్ రావు మరియు సిబ్బంది ఈ దాడులు నిర్వహించి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఎక్కడైనా కోడిపందాలు, గుండాట పేకాటలు, ఎత్తులాట, బొమ్మ బరుసు లాంటి జూద క్రీడలు జరిగితే కాకినాడ జిల్లా పోలీస్ వాట్సాప్ గ్రూప్ నెంబర్ 9494933233, 9440796529, 9440796508 కు గానీ తెలియజేయవలసిందిగా కోరారు



## కాకినాడలో సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 28..** ఈ నెల 29 తేది సోమవారం కాకినాడ జిల్లాలో యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో డిసెంబర్ 29 సోమవారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జిదారులు వారి యొక్క అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితిని 1100 కి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఏడు వారాల వెంకన్న నిత్య అన్నదాన పథకానికి రూ. 55 వేలు విరాళం



**కొత్తపేట (మనసులో మాట )డిసెంబర్ 28..** కోనసీమ తిరుమల గా పేరుపొందిన వాడపల్లి వెంకన్నలయానికి నిత్య అన్నదాన పథకానికి పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం చెందిన యర్రంశెట్టి హైమావతి, బంగారు హరికృష్ణ, కుటుంబ సభ్యులు రూ, 55 వేలు విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు అందజేశారు.దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి చిత్రపటం చేశారు.

## కోడిపందాలపై పోలీసు దాడులు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 28..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలో కోడిపందాలపై జగ్గంపేట పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ముగ్గురు పందెం రాయుళ్ళను అరెస్ట్ చేసి 5060 రూపాయలు 2 పందెపు పుంజులు,2 కత్తులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.జగ్గంపేట మండలం గొల్లల గుంట గ్రామ శివారులో ఈ కోడిపందాలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడం తో జగ్గంపేట ఎస్.ఐ రఘునందన్ రావు తన సిబ్బందితో దాడి చేసి ముగ్గురు వ్యక్తులను రెండు పుంజులను రెండు కత్తులను స్వాధీనం చేసుకుని వారి వద్ద 5060 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది.ఎక్కడైనా కోడిపందాలు, గుండాట పేకాటలు, ఎత్తులాట, బొమ్మ బరుసు లాంటి జూద క్రీడలు జరిగితే కాకినాడ జిల్లా పోలీస్ వాట్సాప్ గ్రూప్ నెంబర్ 9494933233,100,112 కు గానీ తెలియజేయవలసిందిగా సీఐ వై అర్ కే తెలియజేసారు.

## అల్లూరి సీతారామరాజు భవన నిర్మాణ కార్మికుల

# నూతన కార్యవర్గం ఎన్నిక



**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 28..** అల్లూరి సీతారామరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం ఏలేశ్వరం మండలం ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు నూతన భవన నిర్మాణ కార్మిక సంఘం ఏర్పాటు నిమిత్తం సుమారు 200 మంది కార్మికులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో తాపీ మేస్త్రిలు డైలీ కూలీలు సమూహంగా ఏర్పడి వారి సలహాలతో సూచనలతో ఏలేశ్వరంలో మొట్టమొదటిసారిగా తాపీ పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసిన పాండ్రంకి నరసింహులు (అనకాపల్లి మేస్త్రి) కుమారుడు పాడ్రంకి సూర్యప్రసాద్ ప్రెసిడెంట్ గానూ పలికల శ్రీను కార్యదర్శిగాను వైస్ ప్రెసిడెంట్ మజ్జి శ్రీను జాయింట్ సెక్రెటరీ దొంతల అప్పారావు కోశాధికారి నందకూరి నాగ శంకర్ జాయింట్ క్యాషియర్ ఎర్ర శ్రీనివాసరావు, మెంబర్స్ గా గుండుబెల్లి చక్రం సరుగోలు చిన్న అప్పారావు బూర్ల శ్రీనివాసరావు మామిడాల వెంకటరమణ ఏనుగు వీర వెంకటరమణ శిడగం సంజీవి బూడి వీరరాఘవ ముత్యాల రాజు ముంజేటి భద్రం గొలగన అప్పారావు, సర్నీడ్డి రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేయగా గౌరవ అధ్యక్షులుగా నందకూరి నాగ శంకర్ చల్లా త్రిమూర్తులు జమ్ము పాండు కిలాడి వీరబాబులను భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘం కొరకు పలు పేర్లను చర్చించి అల్లూరి సీతారామరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం గా ఈ నూతన సంఘానికి నామకరణం చేయడం జరిగింది. వైఆర్పి కాలనీ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుండి బాలాజీ చౌక్ సెంటర్ వరకు బైకులు సైకిల్ తో ర్యాలీగా వచ్చి సెంటర్లో కేక్ కట్ చేసి నినాదాలు ఇచ్చి సంఘ నిర్మాణం మొదటి మీటింగు ఫిబ్రవరి ఒకటవ తారీఖున ఏర్పాటు చేసి సంఘ నియమ నిబంధనలు తదితర అంశాలపై చర్చించుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## వెనుకబడిన కులాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

### - గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం (మనసులో మాట), డిసెంబరు 28:** రాష్ట్రంలోని దూదేకులు తదితర వెనుకబడిన కులాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం నూర్ భాషా, దూదేకుల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాలన సాగిస్తున్నారన్నారు. అందులో భాగంగానే పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారి జీవనోపాధికి కారణమైన చేతివృత్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్ర నూర్ భాషా ఫెడరేషన్ చైర్మన్ నాగూర్ మీరా, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్ మాట్లాడుతూ తమ కులస్తులు పలు సమస్యలతో సతమతమవుతున్నారని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. చేతి వృత్తులకు సంబంధించిన వస్తువులను సబ్సిడీపై అందించాలని, అలాగే వారిని ఆదుకోవాలని కోరారు. అనంతరం ఏలూరు జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నుకోబడిన సంఘ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, దూదేకుల ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రాజును సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకి చెందిన నూర్ భాషా, దూదేకుల సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## 49 మంది బాధ్యతలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే చింతమనేని



**ఏలూరు/దెందులూరు 29(మనసులో మాట)** కూటమి ప్రభుత్వం అంటేనే పేదల పక్షపాతి ప్రభుత్వమనీ, పేదలకు మెరుగైన విద్య వైద్య సేవలను అందిస్తూ కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.దెందులూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెంది అనారోగ్య కారణాలతో బాధపడుతూ మెరుగైన వైద్య సేవలు కోసం చూస్తున్న 49మంది బాధితులకు ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన దాదాపు రూ. 50 లక్షల రూపాయల సీఎంఆర్ చెక్కులను బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, గ్రామీణ స్థాయిలో సైతం వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఎన్టీఆర్ వైద్య సేవకు అవకాశం లేక, ఇతర ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందిన వారికి కూడా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతనందిస్తూ కష్ట కాలంలో సైతం కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని తెలిపారు.

## నేడు సుంకరపాలెం అయ్యప్ప స్వామి వారి ఆలయంలో హిందూ సమ్మేళనం



**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబరు 28:** మండల పరిధిలోని సుంకరపాలెం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని యానాం సంగం మండల హిందూ సమ్మేళన ప్రతినిధులు కోరారు. సుంకరపాలెం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయంలో 29వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు హిందూ సమ్మేళనం ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సమితి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ప్రతినిధులు మాట్లాడారు. యానాం సంగం మండలం హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర తెలంగాణ విశ్వహిందూ పరిషత్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్, గాడి మొగ శ్రీ రాధాకృష్ణ మందిర అధ్యక్షులు డాక్టర్ సంగాడి పూసలయ్య ప్రభుజి ముఖ్య అతిథునిగా హాజరకానున్నారని తెలిపారు. ప్రధానంగా హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి చేయవలసిన ఏర్పాట్లు కార్యాచరణ పై సమితి ప్రతినిధులు అన్ని విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి ప్రతినిధులు, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మోపూరి శ్రీనివాస్ కిరణ్, అధ్యక్షులు నల్ల వెంకన్న, స్థానిక సర్పంచ్ టిల్ల పూడి నాగేశ్వరరావు, సమితి ప్రతినిధులు హంసాని రామలక్ష్మణుడు, అద్దేపల్లి రామకృష్ణ, చిక్కాల నరసింహమూర్తి, వివిధ గ్రామాల ప్రతినిధులు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకల పేరుతో హడావుడి చేస్తే చర్యలే - ఎస్సై తులసీరామ్

**పెదపూడి (మనసులో మాట) డిసెంబర్ 29..** నూతన సంవత్సర వేడుకలు, డిసెంబర్ 31 వేడుకలు అంటూ హడావిడి చేస్తే చర్యలు తప్పవని కాకినాడ జిల్లా పెదపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ తులసిరాం హెచ్చరించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా మండలంలోని 18 గ్రామాల్లోనూ పూర్తి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా యువత మద్యం సేవించి, రోడ్లపై హడావిడి చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై తులసిరాం తెలిపారు. యువత గంజాయి, మద్యం మత్తుకు బానిసలు కాకుండా క్రీడాల పట్ల, విద్యారంగం పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటూ, లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. మండలంలోని రామేశ్వరం, తదితర గ్రామాల్లోని యువత మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుమానిత వ్యక్తులు, అరాచక శక్తులు, యువత హల్చల్ వంటి విషయాలను ఆయా గ్రామాల ప్రజలు తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తులసీరామ్ కోరారు. ప్రజల భద్రత కోసం చేపట్టిన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ



సహకరించాలని కోరారు



## కష్టపడి కాదు ఇష్టపడి చదివి జిల్లాకు మంచి పేరు తీసుకురండి

**ఏలూరు 28 (మనసులో మాట)..** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఏలూరులోని పాఠశాలల్లో శిక్షణ తరగతులను ఆదివారం నిర్వహించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఏ విధంగా అధిరోహించాలో పలు విషయాలపై అవగాహన కలిగించారు. ఉత్తీర్ణ శాతం పెంచి ఏలూరు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. సాధికారిక అధికారి నాగరాణి, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## రేపు రాజానగరం స్కిల్ హబ్ లో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్
- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వీడీజీ మురళి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 28:** తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం మండల ప్రజా పరిషత్ స్కిల్ హబ్ ప్రాంగణంలో ఉపాధి, నైపుణ్యాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళా ఈ నెల 30వ తేదీ (మంగళవారం) ఉదయం 10.30 గంటలకు మండల ప్రజా పరిషత్ ప్రాంగణంలో స్కిల్ హబ్ నందు జరగనుందని అయన తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ రాజేంద్ర ఎనర్జీ పవర్ సొల్యూషన్, ఫోన్ పే, ఎస్బీఐ, ఆర్బీఎల్ క్రెడిట్ కర్డ్స్ సంస్థలలోని పలు ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని వీడీజీ మురళి తెలిపారు. టెన్త్, ఐటీఐ,12వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన అభ్యర్థులు, అలాగే అనుభవం ఉన్నవారు లేదా ఆసక్తిగల వారు 19 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగి ఉంటే అర్హులు అన్నారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తామని తెలిపారు. జాబ్ మేళా లో పాల్గొనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు ముందుగానే నైపుణ్యం పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వీడీజీ మురళి తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయో డేటా, ఆధార్ కార్డు, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు వెంట తీసుకు రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95332 21189 నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలియజేశారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఉమ్మడి చైర్ పర్సన్, ఎమ్మెల్యే



**ఏలూరు/పోలవరం 28(మనసులో మాట)..** పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండలం కుంతలగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, సీసీ డ్రెయిన్ పనులను ప్రారంభించి, కుంతలగూడెం నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్,పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మౌలిక వసతుల కల్పన ద్వారా గ్రామాల రూపురేఖలు మారుస్తున్నామని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణంతో గ్రామంలో పరిశుభ్రతతో పాటు రాకపోకలకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రజలకు మరింత చేరువగా పాలన అందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.

## బొమ్మ బోరుసు జూద దారులు పై దాడులు

### నలుగురు అరెస్టు నాలుగు వేలు స్వాధీనం



**గోకవరం ( మనసులో మాట ), డిసెంబర్ 28 :** బొమ్మ బోరుసు జూద దారులు పై దాడులు చేసి నలుగురుని అరెస్టు చేసి నాలుగు వేలు స్వాధీనం చేసుకున్న సంఘటన సంఘటన ఆదివారం గోకవరం మండలం జరిగింది. గోకవరం పోలీసు స్టేషన్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో మహిళ ఎస్సై బి నాగమణి వారి సిబ్బంది ఆదివారం గోకవరం మండలం తంటికొండ గ్రామ శివారులో డబ్బు ఫణంగా పెట్టి బొమ్మ బోరుసు ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 4000 నగదు ను స్వాదినం చేసుకుని వారి పై కేసు నమోదు చేశామన్నారు. రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వారి పై కేసులు నమోదు చేస్తామని గోకవరం పోలీసు స్టేషన్ ఎస్సై పవన్ కుమార్ హెచ్చరించారు.

# అధరహో చికెన్
## కొండేక్కిన కోడి గుడ్డు





**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 28:** కూరగాయలు, నిత్యావసరాల ధరలు సామాన్యులకు అందనంత దూరంలో ఉండగా చికెన్?, గుడ్ల ధరలు కొండెక్కుతున్నాయి. పలు జిల్లాల్లో కిలో చికెన్? రూ.280 చొప్పున విక్రయిస్తున్నారు. అమాంతంగా పెరిగిన ధరలు నాన్?వెజ్? ప్రియులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. పది రోజుల కిందట కిలో స్కిన్ చికెన్ రూ.240 ఉండగా, స్కిన్‌లెస్ రూ.260 వరకు విక్రయించారు. అది కాస్త పెరుగుతూ ప్రస్తుతం చికెన్ రూ.260, స్కిన్‌లెస్ చికెన్?ను రూ.280 వరకు విక్రయిస్తున్నారు. ఆదివారం కావడంతో చికెన్? ధరలు రూ.280-300 నడుస్తుంది. ఇప్పుడే ఈ స్థాయిలో చికెన్? ధరలు ఉంటే సంక్రాంతికి ఇంకెంత పెరుగుతాయోనని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కారణాలు ఇవే :**

అయితే చికెన్? ధరలు పెరగడానికి పలు కారణాలున్నాయని కోళ్ల వ్యాపారులు చెబుతున్నారు. గత కొద్ది రోజులుగా పెరుగుతున్న చలి తీవ్రత కారణంగా పలు రకాల వ్యాధులతో కోళ్లు చనిపోతున్నట్లుగా నిర్వాహకులు చెబుతున్నారు. దీనివల్ల ఉత్పత్తి తగ్గిపోయి మార్కెట్‌లో కోళ్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగిందని వివరించారు. కొద్దిరోజులుగా తగ్గిన ఉష్ణోగ్రతల నేపథ్యంలో వాతావరణం మరింత చల్లబడింది. డిమాండ్?కు సరిపడా ఉత్పత్తి లేకపోవడం కారణంగా కొరత ఏర్పడి ధర పెరిగిందని చెబుతున్నారు. పైగా కోళ్లకు మేతగా వేసే దాణా ధరలు కూడా పెరిగినట్లుగా నిర్వాహకులు చెబుతున్నారు. దీనివల్ల తమకు గిట్టుబాటు కావడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు. రానున్న రోజుల్లో కిలో చికెన్ రూ.300 దాటొచ్చని, సంక్రాంతి, క్రిస్మస్ పండుగలు వస్తుండటంతో చికెన్?కు మరింత డిమాండ్ ఏర్పడి ధరలు పెరిగే అవకాశాలున్నాయని చెబుతున్నారు.

**బాబోయ్ గుడ్డు:**

ఒక్కో గుడ్డు రూ.8 వరకూ ఉంది. మరోవైపు గుడ్ల ధరలు కూడా అమాంతం పెరుగుతూ సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. రెండు మాసాల క్రితం గుడ్డు ధర రూ.6 పలకగా ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ వస్తోంది. మొన్నటివరకు రూ.6.50 పలికిన గుడ్డు ధర ఇప్పుడు మార్కెట్‌లో అమాంతం పెరిగి రూ.7.50 నుంచి రూ.8 వరకు విక్రయిస్తున్నారు. చలితీవ్రత దృష్ట్యా కోళ్లు చనిపోతుండటంతో తగిన గుడ్లు ఉత్పత్తి కావడం లేదు. డిమాండ్?కు తగిన సరఫరా లేకపోవడంతో గుడ్ల ధరలు పెరిగినట్లుగా తెలుస్తోంది.

ఒక్క కోడిగుడ్డు ధరే రూ.8 కు చేరుకోవడంతో సామాన్యులు బెంబేళెత్తిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఏడాదికి 17.67 బిలియన్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. అయితే, గత కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరగడంతో కోళ్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని దానివల్ల గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గిందని పెంపకందారులు అంటున్నారు. మరోవైపు, దాణ ధరలు పెరగడం, వాహనాదారులు గత రెండు నెలల్లో రవాణా ఖర్చులు పెంచడం వల్ల గుడ్లు ధర పెరిగిందని పౌల్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. క్వింటాలు సోయచెక్క దాణా ధర సంవత్సరం క్రితం క్వింటాలుకు రూ.5వేలు ఉండగా, ప్రస్తుతం దాని ధర మరింత పెరిగింది.

**హెూల్‌సేల్:**


రూ.6.20 :హెూల్‌సేల్‌లో కోడిగుడ్డు ధర రూ.6.20 ఉండగా.. అదే మార్కెట్‌లోకి వచ్చేసరికి ఒక్కోదానికి రూ.1.80 వరకు పెంచి విక్రయిస్తున్నారు. అమాంతం పెరిగిన ధరలతో సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వీటి అమ్మకాలు తగ్గినట్లు వ్యాపారులు చెబుతున్నారు. రోజుల వ్యవధిలోనే చికెన్? ధర అమాంతం పెరిగింది. ఇప్పుడే ఇలా ఉంటే సంక్రాంతికి ఇంకెంత ధరలు పెరుగుతాయోనని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. మొక్కజొన్న, సోయా లాంటివాటి దాణా ధరలు పెరగడంతో ఎక్కువగా భారం పడుతోంది. దీని కారణంగా గుడ్లు, మాంసం ధరలు అస్థిరంగా ఉండడం వల్ల సామాన్యులపై భారం పడుతోంది.



## నాడు గోకవరం రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్
### నేడు రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నిక

**గోకవరం ( మనసులో మాట ), డిసెంబర్ 28 :** గోకవరం మండలం పూర్వపు రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసి రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో సిసిగా చేస్తూ ప్రస్తుతం కడియం మండల ఎమ్మెస్ఓ గా ఉంటూ జాయింట్ కలెక్టర్ సిసిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రభాకర్ నేడు రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నికవడం పట్ల పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, మానవ హక్కుల ఫౌండేషన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ తదితర్లు అభినందనలు తెలియజేస్తున్నారు

## సామర్లకోటలో కొండచిలువ కలకలం



**పెద్దాపురం (మనసులో మాట) డిసెంబరు 29..** కాకినాడ జిల్లా సామర్లకోట కెనాల్ రహదారిలో ఆదివారం రాత్రి ఒక అతిపెద్ద కొండచిలువ కలకలం రేకెత్తించింది. సామర్లకోట నుండి కాకినాడ వెళ్లే కెనాల్ రహదారిలో ఐదు తుమ్మల సెంటర్ అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో అతిపెద్ద కొండచిలువ రోడ్డును క్రాస్ చేసింది. కొద్దిసేపు రెండువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఏలేరు వరద వల్ల ఈ కొండచిలువ ఇక్కడికి వచ్చి ఉంటుందని స్థానికరం వివరించారు. వాహనాల కారణంగా కొండచిలువుకు ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. అంతేకాకుండా ప్రయాణికులపై కూడా కొండచిలువ ఎటువంటి దాడి చేయకపోవడం విశేషం. రోడ్డు సమీపంలోని తుప్పల్లోకి కొండచిలువ వెళ్లిపోయింది. అటవీ శాఖ అధికారులు సోమవారం కొండచిలువను గాలించి పట్టుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

## టిడిపి నాయకులను ఘనంగా సత్కరించిన గండేపల్లి తెలుగుదేశం కార్యకర్తలు



**గండేపల్లి (మనసులో మాట )డిసెంబర్ 28..** జ్యోతుల నవీన్, కందుల చిట్టిబాబు, కోర్పు సాయి తేజలను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గండేపల్లి టిడిపి నాయకులు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ ను, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కందుల చిట్టిబాబును, కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శిగా నియమితులైన కోర్పు సాయి తేజను గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో గండేపల్లి మండలం జెడ్ రాగంపేటలో కందుల చిట్టిబాబును, జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో జ్యోతుల నవీన్ ను, కోర్పు సాయితేజ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గండేపల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ సందర్భంగా బొల్లంరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ తమ అభిమాన నేతలు జ్యోతుల నవీన్, కందుల చిట్టిబాబు, కోర్పు సాయితేజ లకు అధిష్టానం జిల్లా పార్టీలో సముచితస్థానం కల్పించి జగ్గంపేట నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన పార్టీ అధినేత చంద్రబాబుకు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వీరందరి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్ట పరచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను, 2029 సార్వత్రిక ఎన్నికల్లోను కూటం విజయ ఢంకా మోగించే విధంగా పనిచేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోవెంపాటి రాజు, చుండ్రు బ్రహ్మరాజు, పోతుల బుల్లి దొర, మాసిన బాబురావు, పైల వెంకన్న, ముంగర సూర్యరావు, వెంపాటి సతీష్, బొండా శ్రీను బాబు, జీవి రమణ, తణుకు పండు, కొమ్ముకూరి శ్రీను, అంబటిసుబ్బారెడ్డి,పసుమర్తిసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## పిఠాపురంలో
# వైభవంగా హిందూ సమ్మేళనం




**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబర్ 28:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన కార్యక్రమాల్లో భాగంగా, స్థానిక శ్రీ గోపాలబాబా ఆశ్రమం నందు ఆదివారం హిందూ సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ అలె శ్యామ్ జీ మాట్లాడుతూ హిందూ సమాజం తన మూలాలను మర్చిపోకూడదని పిలుపునిచ్చారు. మన పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూనే, మన సహజ వనరులను మరియు ప్రకృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజ హితం కోసం సంతతిని పెంచుకోవాలని, ఐకమత్యంతో హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.

**ప్రత్యేక ఆకర్షణగా హెడ్గేజీ వేషధారణ**

ఈ సభలో ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ వేషధారణలో గట్టి కృష్ణ దేవరాయులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సభికులు ఆయనను చూసి స్ఫూర్తిని పొందారు. అంతకుముందు చిన్నారులు, యువత ప్రదర్శించిన నృత్యాలు, దేశభక్తి గీతాలు సభికులను ఎంతగానో అలరించాయి.

**సేవా మూర్తులకు సత్కారం:**

సమాజంలో వివిధ వృత్తులు చేస్తూ, నిశబ్దంగా సామాజిక సేవ అందిస్తున్న పలువురు ప్రముఖులను ఈ వేదికపై ఘనంగా సత్కరించారు.

**ప్రముఖుల హాజరు:**

నియో విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి బుర్రా దివ్యరాజ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో, గౌరవ అతిథులుగా బాదం ఉదయ సూర్య ప్రకాష్, లక్ష్మీనరసాపురం స్వామీజీ, బ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు తోలేటి శిరీషా తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున స్వయంసేవకులు, హిందూ బంధువులు, పిఠాపురం శాఖ భాధ్యులు పెమ్మరాజు సత్య రామచంద్ర రావు, కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్, మురళి, కంచెర్ల మహేష్, ఇతర సభ్యులు, హిందూ సోదర, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఠాపురం లో సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ

**- పవన్ కళ్యాణ్ పిఠాపురం ప్రజలు కనబడండి ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు తగిన న్యాయం చేయండి**

**- మోడీ ప్రభుత్వం కుట్రలు చేసి సామాన్యుడు సొమ్మును కార్పొరేట్లకు దోచిపెడుతుంది**



**పిఠాపురం , మనసులో మాట డిసెంబరు 28:** చంద్రబాబు అవకాశ వాద రాజకీయాలకు ఆద్యుడు అని మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంకి ఒక్క పరిశ్రమ కూడా తీసుకు వచ్చారా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు ప్రశ్నించారు. ఆదివారం సాయంత్రం స్థానిక యానాదుల కాలనీ భగత్ సింగ్ నగర్ లో సీపీఐ శత దినోత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పార్టీ పతకాన్ని తాటిపాక మధు ఆవిష్కరించారు . భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు సీపీఐ పిఠాపురం నియోజక వర్గ కార్యదర్శి శాఖ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టులు కీలక భూమిక పోషించారని, బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిమికొట్టడంలో అగ్రభాగాన నిలిచారన్నారు. ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అనేక నిర్బంధాలకు గురై జైలుకు సైతం వెళ్ళారని గుర్తుచేశారు. దోపిడి సమాజం ఉన్నంతకాలం ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. దేశ ప్రజల ప్రయోజనాలకే కమ్యూనిస్టు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని ప్రకటించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్కరోజు కూడా పాల్గొనని చరిత్ర ఆర్‌ఎస్‌ఎస్ అని విమర్శించారు. జాతీయ పతాకాన్ని ఆమోదించి ఎగురవేయలేని శక్తిహీనులని, మీరు దేశభక్తి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. శ్రామిక జనుల హక్కుల కోసం ఆశేష త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని చెప్పారు. అనేక సంఘాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా విద్యార్థి, యువజన, మహిళ, రైతు, కార్మిక వర్గ హక్కుల కోసం నిలబడిన పార్టీ సీపీఐ అని అన్నారు. కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజల హక్కులు కాపాడబడతాయని చెప్పారు. స్వాతంత్రోద్యమంతో పాటు అనేక పోరాటాలు, భూ పోరాటాల్లో గుంటూరు జిల్లా నాయకులు అగ్రభాగాన నిలిచారని కొనియాడారు. వారి వారసత్వాన్ని, త్యాగాలు, విలువలు, పోరాటపటిమను మరింత ముందుకు తీసుకువెళ్ళాలని సూచించారు. జనవరి 18న జరిగే సీపీఐ శతాబ్ది ఉ త్సవాలకు గుంటూరు జిల్లా నుంచి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. పిఠాపురం నియోజక వర్గ లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ గారు నియోజక వర్గం లో కనపడత లేదని అన్నారు రైతు లు చాలా అసంతృప్తి గా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కేత అరుణ రాజు, రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్కా శ్రీనువాస్ రావు, చెరుకూరు గణపతి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఐ బ్యాంక్ 19వ వార్షికోత్సవం
### - బాబికి ఘన సత్కారం

**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబరు 28:** కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు 19 వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త లయన్ ధూళిపూడి బాబి ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జే. నరశింహనాయక్ డాక్టర్ వి. శ్రీవిద్య సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నరశింహ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆసుపత్రి ల్లో కాన్పులు తగ్గి, ముహూర్తం ఆపరేషన్ లు పెరిగాయని, ఇది మంచి సాంప్రదాయం కాదని, డాక్టర్స్ కూడా ఓపి విషయంలో వచ్చిన పేషెంట్ కు ఓపికగా, అతనికి ఉన్న పరిస్థితి క్లియర్ గా వివరించాలని కోరారు, డాక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ రాష్ట్రం లోనే అత్యధిక కార్నియాలు సేకరిస్తున్న ఐ బ్యాంకు ఇదొక్కటే అన్నారు. ఐ బ్యాంకు ఛైర్మెన్ దామెర విజయలక్ష్మి మాట్లాడుతూ ఐ బ్యాంకు కు సహకరిస్తున్న దాతలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. సేకరించిన కార్నియాలను 25 ఆసుపత్రి లతో ఒప్ప%శీ%దాలు చేసుకున్నామని అన్నారు, కార్యదర్శి బాదం బాలకృష్ణ మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా ట్రస్టీలు సహయ సహకారాలు తో ఎటువంటి రిమార్క్ లేకుండా ఈ ఐ బ్యాంకు ను నిర్వహిస్తున్నామన్నారు, దాతలు చేస్తున్న సహాయం మరువలేనిదని అన్నారు. ఈ సందర్భంగా ధూళిపూడి బాబి మాట్లాడుతూ నేత్రదానం పై ప్రతీ ఒక్కరూ అవగాహనా పెంచుకోవాలని, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో కార్నియల్ అందత్వం తో ఉన్న అనేక మందికి వెలుగులు నింపడానికి ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ కు
# అరుదైన పురస్కారం



**పెద్దాపురం (మనసులో మాట) డిసెంబర్ 29..** పెద్దాపురం కు చెందిన సైన్సు ఉపాధ్యాయులు బుద్ధ శ్రీనివాస్ కు అరుదైన సివి రామన్ పురస్కారం లభించింది. విద్యార్థులకు భౌతిక రసాయనిక శాస్త్రాలను ప్రయోగపూర్వకంగా బోధిస్తూ సైన్స్ లో విద్యార్థులను నిపుణులుగా తీర్చి దిద్దటంలో శ్రీనివాస్ విశేష ప్రావీణ్యాన్ని సాధించారు. గుంటూరు కి చెందిన కె.వి.ఆర్ మరియు విజయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సివి రామన్ ప్రతిభ పురస్కారాల ప్రధాన ఉత్సవ సభను నిర్వహించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ ప్రధాన కార్యదర్శి ఆలీ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో బుద్ధ శ్రీనివాస్ కు సి.వి.రామన్ పురస్కారాన్ని అందించారు. కాకినాడ జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి ప్రసాద్ వర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భగవద్గీత కంఠస్థ పోటీలు



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 28:** స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో విశ్వ హైందవ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత కంఠస్థ పోటీలు స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో జరిగాయి. సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా బాల్యం నుంచే విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ హైందవ పరిషత్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు కార్యదర్శి మణికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులలో సత్ప్రవర్తన పెంపొందాలంటే భగవద్గీత వంటి గ్రంథాలను పఠించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అందుకే 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులతో పాటు మహిళలకు కూడా ప్రత్యేకంగా ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.

**విజేతల వివరాలు:** ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నాలుగు విభాగాల్లో బహుమతులు అందజేశారు.

స్థాయి 1 (1 - 3వ తరగతి): ప్రథమ - ఎన్. లక్ష్మీ భవిష్య, ద్వితీయ - కె. సత్యనాగశ్రీ, తృతీయ - జి. లీలా శివరామకృష్ణ.

స్థాయి 2 (4వ - 7వ తరగతి): ప్రథమ - ఎస్. శ్రీ వంశీ కార్తికేయ రెడ్డి, ద్వితీయ - ఐ. కీర్తన, తృతీయ - కె. జోషివీర్.

స్థాయి 3 (8వ - 10వ తరగతి): ప్రథమ - పి. యజ్ఞశ్రీ, ద్వితీయ - ఎం. తేజశ్రీ, తృతీయ - సి.హెచ్. భార్గవి.

స్థాయి 4 (మహిళలు): ప్రథమ - టి. రుక్మిణీదేవి, ద్వితీయ - ఐ. రమ్యసుధ, తృతీయ - పి. శ్రీవిద్య.

**ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం:**

కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన కుక్కుటేశ్వర స్వామి దేవస్థాన ఈఓ (కట్నం జగన్మోహన్ శ్రీనివాస్, కుంతిమాధవస్వామి దేవస్థాన ఈఓ శ్రీరామ్, కొత్తపల్లి మండల ఎండోమెంట్ ఈఓ శ్రీ ధనలక్ష్మి మరియు విజయ్ జనార్దన్ ఆచార్యులు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి దువ్వ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, విశ్వ హైందవ పరిషత్ ఉపాధ్యక్షులు సూర్య ఆకొండి, ఓబ్ సింగ్, కార్యవర్గ సభ్యులు కనకరాజులు, రమణ, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
సోమవారం 29 డిసెంబర్ 2025


# చదువుతో పాటు క్రీడలు అవసరం

## - క్రీడాకారుల అభివృద్ధికి సహకరిస్తా... ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిద్దాం..ఎమ్మెల్యే అమర్



**పలమనేరు డిసెంబర్ 28 ( మనసులో మాట):** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు బాయ్స్ ఆఫ్ బాలు క్రికెట్ అకాడమీ నిర్వహకులు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు ఆదివారం ఎమ్మెల్యేను కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. చాలా కాలంగా డిగ్రీ కళాశాల ఆవరణలోని మైదానంలో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తుండడం జరుగుతోంది. అయితే ఇటీవల ఆ ప్రాంతంలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు వసతి గృహాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయాన్ని చాలామంది వ్యతిరేకించారు. ఇప్పటికే డిగ్రీ కళాశాల మైదానం చాలా చిన్నదిగా మారిపోయిందని ఇక వసతి గృహాలు ఏర్పాటు చేస్తే క్రీడాకారులకు స్థలమే లేకుండా పోతుందని గతంలో ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవచూపి వసతి గృహాలకు ఇతర ప్రాంతంలో స్థలాలను కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఎమ్మెల్యేను అభినందిస్తూ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కొన్ని వసతులు కల్పించాలని అకడమీ నిర్వాహకులు బాలాజీ కోరారు. దీనిపై వెంటనే స్పందిస్తూ బీసీసీఐ ను పర్యవేక్షించే ఎం.పీ కేశినేని చిన్నితో ఫోన్లో సంప్రదించి తమ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ... క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తను సహకరిస్తానన్నారు. ఈ ప్రాంతం నుంచి మంచి క్రీడాకారులను గుర్తించి వారిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు. మంచి క్రీడా కారులను ప్రోత్సహించి వారిని అభివృద్ధిలోకి తీసుకొద్దామని ఆయన కోరారు.



## సిపిఐ శత జయంతి సందర్భంగా పలమనేరులో ఎర్ర జండా ఆవిష్కరణ

పలమనేరు ప్రజా సమస్యల పైన అభివృద్ధి పైన పోరాటానికి సిపిఐ కార్యకర్తలు సన్నద్ధం కావాలి
సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు పిలుపు

పలమనేరు డిసెంబర్ 28( మనసులో మాట) :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలమనేరులో సిపిఐ పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు నాయకత్వంలో పలమనేరు నియోజకవర్గ కార్యదర్శి చెన్నకేశవులు ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు సిపిఐ అణగారిన ప్రజల కోసం భూమి కోసంబుక్తి కోసం పోరాటం చేసిన చేస్తున్న పార్టీ సిపిఐ అని కొనియాడారు. భారతదేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో పాల్గొన్న ఎర్రజెండా పార్టీ అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని పార్టీలు కూడా ఆదివారం ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వస్తున్నారని ఏద్దేవాచేశారు. భారత దేశ సమగ్రతకు సమైక్యతకు కృషి చేసిన జెండా ఎర్ర జెండా సిపిఐ జెండా అధికారం లేకపోయినా రైతు ఉద్యోగుల కార్మికులు మహిళా విద్యార్థి యువజన దళిత గిరిజనుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తూ సమస్యల పరిష్కారం కోసం అగ్రభాగాన సిపిఐ పార్టీ ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ కార్యకర్తలు పలమనేరు పట్టణ అభివృద్ధి పైన ప్రజా సమస్యల పైన పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ సిపిఐ కార్యదర్శి బుర్ర మంజునాథ బాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులురమేష్, జే.ఆర్. పల్లి శాఖ కార్యదర్శి శంకరప్ప, రవి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, అమీష సమీర్, కార్తీక్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ - 2025లో రిషి విద్యాలయ విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక



ధర్మవరం డిసెంబర్ 28 (మనసులో మాట) ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ -2025 (సీనియర్ మహిళల విభాగం)లో రిషి విద్యాలయ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని సిరి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని యాజమాన్యం తెలిపింది. అనంతరం యాజమాన్యం నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీలు కావలి డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించబడగా, సిరి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఎంపికైంది అని తెలిపారు. రానున్న జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్ర సోలాపూర్‌లో జరగనున్నాయి అని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే లక్ష్యంతో రిషి విద్యాలయ పాఠశాల నిరంతరం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జింకా ఉదయ్ కుమార్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సహకారం, ప్రోత్సాహం వల్ల విద్యార్థినికి ఈ స్థాయి అవకాశం దక్కిందని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ , సీఏఓ రవీంద్ర గారు, వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి, ఏ.ఓ రంగారెడ్డి సిరిని అభినందించి, జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

### ధర్మవరం నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి పనులు

# ప్రతిపాదనలు సిద్ధం

## - ఎస్ ఈ సంపత్ కుమార్



**ధర్మవరం డిసెంబర్ 28 (మనసులో మాట)..** ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో, ధర్మవరం నియోజకవర్గం మరియు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అభివృద్ధి పనులు ప్రతిపాదించబడినట్లు ఎస్ ఈ సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అభివృద్ధి పనులను చేపట్టాలని ధర్మవరం నియోజకవర్గ ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి వివరమైన అంచనాలను సిద్ధం చేశామన్నారు.
ప్రతిపాదిత విద్యుత్ అభివృద్ధి పనుల్లో ముఖ్యంగా చిన్న ఎత్తు శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల (పోల్స్) మార్పిడి చేయడం,ఎల్టీ / హెచ్టీ లైన్ల బలోపేతం చేయడం, అసురక్షిత , ఆటంకాలుగా ఉన్న ప్రాంతాల నుండి విద్యుత్ లైన్ల మార్పిడి చేయడం, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య వృద్ధి / కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయడం,లో–వోల్టేజ్ సమస్యల నివారణ మరియు వ్యవస్థ విశ్వసనీయత పెంపుదల చేయడం,ఈ అభివృద్ధి పనుల ద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గించడం, వోల్టేజ్ సమస్యలను పరిష్కరించడం, ప్రజల భద్రతను మెరుగుపరచడంతో పాటు, గృహ, వాణిజ్య మరియు వ్యవసాయ వినియోగదారుల పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ పనులను ప్రజాహిత దృష్ట్యా త్వరితగతిన చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సూచించగా, అవసరమైన పరిపాలనా అనుమతులు, బడ్జెట్ కేటాయింపుల కోసం చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు నిరంతర, సురక్షిత విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ కన్స్ట్రక్షన్ శ్రీధర్ రెడ్డి, డి ఈ ఆపరేషన్ శివరాం, ఏడీఈ లక్ష్మీ నరసింహారెడ్డి, పట్టణంలోని ఏఈలు పాల్గొన్నారు.

## జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గా శివకుమార్



**పలమనేరు డిసెంబర్ 28( మనసులో మాట):** పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి జిల్లా సోషల్ మీడియా టీంలో కో కన్వీనర్ గా జె శివకుమార్ ను నియమించడం జరిగిందన్నారు. అందువల్ల శివకుమార్ ను స్థానిక బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి జి ఆర్ ప్రభాకర్, రాజశేఖర్, గోవిందస్వామి, అనిల్, మనోహర్ గుప్తా ఆధ్వర్యంలో శివకుమార్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వీరందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.... పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా పార్టీ అభివృద్ధికి తాను నిరంతరంగా పనిచేస్తానని తెలియజేశారు.

# పుల్లంపల్లి ఘటన దళిత వ్యతిరేక కుట్రలో భాగమే

## - దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ ఆరోపణ



**తాడిమర్రి, డిసెంబర్ 28 (మనసులో మాట)..**తాడిమర్రి మండలం పుల్లంపల్లి గ్రామంలో దళితులైన పార్వతి, ధనుంజయలపై జరిగిన కులదూషణ, హత్యాయత్నం ఒంటరి ఘటన కాదని, ఇది అధికార అండదండలతో కొనసాగుతున్న దళిత వ్యతిరేక కుట్రలో భాగమని దళిత హక్కుల పోరాట సమితి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ తీవ్రంగా ఆరోపించారు.
ప్రస్తుత కూటమి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని, నిందితులకు రాజకీయంగా మరియు అధికారికంగా అండదండలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పుల్లంపల్లి ఘటనలోనూ అదే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందని, బాధితులు పోలీసులను ఆశ్రయించినప్పటికీ కేసు నమోదు విషయంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. కేసులో కీలక సెక్షన్లను బలహీనపరచడం, బాధితుల స్టేట్‌మెంట్లను సరిగా నమోదు చేయకపోవడం ద్వారా కేసును నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు.
పార్వతిపై జరిగిన భౌతిక దాడిని ఎఫ్ఐఆర్‌లో చేర్చకపోవడం, దొంగిలించబడిన మూడు తులాల బంగారాన్ని ఇప్పటికీ రికవరీ చేయకపోవడం పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంపై తీవ్రమైన అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ కేసులో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు, అలాగే తాడిమర్రి బీజేపీ మండల అధ్యక్షుడి ప్రమేయం ఉందన్న విషయాలు అత్యంత గంభీరమైనవని తెలిపారు. స్వయంగా మండల అధ్యక్షుడు నిందితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చిన తీరు చట్టానికి, ప్రజాస్వామ్యానికి ఘోర అవమానమని పేర్కొన్నారు. డీఎస్పీ విచారణ కూడా నామమాత్రంగానే జరిగి, చివరకు నిందితులను విడుదల చేయడం ద్వారా దళితుల్లో భయాందోళనలు సృష్టించారని విమర్శించారు. దళితుల ప్రాణాలు, గౌరవం పాలకులకు లెక్కలో లేవన్నట్టుగా వ్యవహారం సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న ఈ అన్యాయాలను దళిత హక్కుల పోరాట సమితి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేస్తూ, బాధితులకు తక్షణ న్యాయం జరగకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటనపై రానున్న సోమవారం జిల్లా ఎస్పీని కలిసి బాధితులకు అండగా నిలుస్తామని, న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

### ధర్మవరం లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ - కాంగ్రెస్ ఘన చరిత్రను గుర్తు చేసిన నేతలు



**ధర్మవరం డిసెంబర్ 28 (మనసులో మాట)** పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో, కాంగ్రెస్ పార్టీ జెండా కట్ట వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ముఖ్యంగా పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ, భారతదేశ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ప్రపంచంలోనే అత్యంత బలమైన, ఘనమైన రాజకీయ పార్టీగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన ఘనత పూర్తిగా కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. స్వతంత్ర భారతదేశాన్ని ఒక ఘన ప్రజాస్వామ్య దేశంగా మలిచిన పార్టీ కాంగ్రెస్ అని, దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ కీలకమైన, క్రియాశీలక పాత్ర పోషించిందని వివరించారు.
"కూడు%-%గూడు%-%గుడ్డ" అనే నినాదంతో పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన కాంగ్రెస్ పార్టీ, నేడు నింగిలోకి రాకెట్లు పంపే స్థాయి వరకు దేశాన్ని తీసుకెళ్లింది" అని తుంపర్తి పరమేష్ పేర్కొన్నారు. టెక్నాలజీ, విద్య, విజ్ఞానం ప్రజలందరికీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. తాగునీరు, సాగునీరు అందించి రైతాంగాన్ని వికసింపజేశామని, వైద్య, విద్యా, మౌలిక వసతులను దేశవ్యాప్తంగా విస్తరించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ భారతదేశ ప్రజల గుండెల్లో అంతర్భాగమై నిలిచిన పార్టీ అని, అలాంటి పార్టీ ఎప్పటికీ అజరామరంగా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తోందని ఆరోపించారు. దేశానికి సుపరిపాలన, సుస్థిర పాలన, సుభిక్షమైన సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకొస్తామని, అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సంఘటితంగా, కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రి చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతామని ధర్మవరం కాంగ్రెస్ పార్టీ తరపున ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్, బాషా, నారాయణస్వామి, శేఖర్ తదితరులు పాల్గొని, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



## పిఎంపి 63వ వార్షికోత్సవ వేడుకలు

**పలమనేరు డిసెంబర్ 28 (మనసులో మాట) :** పలమనేరు పట్టణంలో జూనియర్ కళాశాల నందు పి.ఎం.పి 62వ వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి డివిజన్ కన్వీనర్ మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నాగరాజు ఎం.బి.బి.ఎస్ ఆర్థోపెడిక్ నిపుణులు.డాక్టర్ యోగేష్ ఎం.ఎస్ సర్జన్ డాక్టర్ భవ్యశ్రీ ఎండీ హాజరైనారు. అనంతరం కృష్ణమ్మ గారి జనార్ధన్ జాతీయ రాష్ట్రసహాయ కార్యదర్శి, ఏరుగుత్తి బాలాజీ, జిల్లా ప్రెస్ రిపోర్టర్ అధ్యక్షులు కో కన్వీనర్ వాసుదేవన్, అరుణ, డాక్టర్ భరద్వాజ్, మాట్లాడుతూ.... విచ్చేసినటువంటి డాక్టర్స్ మంచి వైద్య విజ్ఞానాన్ని మన సభ్యులందరికీ అందించారు. 62 సంవత్సరాలు వసంతాలనుపూర్తి చేసుకొని 63 వ వార్షికోత్సవ దినోత్సవాన్ని జరుపుకున్నారు.అలాగే 25 సంవత్సరాలుగా మన యూనియన్ క్రమశిక్షణగా ఏగితాటిపై నడిపిస్తున్న ప్రస్తుత జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి వి బి టి రాజును గుర్తు చేసుకుని ఆయన మన యూనియన్ కు గొప్ప సేవలు అందించినటువంటి సమాజహిత ఆయన చేసిన సేవలు గురించి తెలియజేశారు. మనం ప్రజలకు సేవ చేయాలన్నారు. పిఎంపి అసోసియేషన్ మరింత పటిష్టంగా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



పలమనేరు డిసెంబర్ 28 ( మనసులో మాట): విజయవాడ ప్రెస్ క్లబ్ నందు రాష్ట్ర మేదర సంఘం అధ్యక్షులు జోరిగే మస్తాన్ రావు ఆధ్వర్యంలో మేదర సంఘం 26 జిల్లాల ప్రెసిడెంట్లు సెక్రటరీలు కోశాధికారులకు నూతన సంవత్సరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ అలాగే మేదర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టంగుటూరి ఎల్లాలు బాబు, రాష్ట్ర టిడిపి బీసీ మేదర సాధికార సమితి కన్వీనర్ ధూళిపాల ఏసుబాబు,రాష్ట్ర సెక్రెటరీ నాగేంద్ర, రాష్ట్ర కోశాధికారి మంగా రావు, మంగళగిరి హనుమాన్ ప్రసాద్, ప్రచార కార్యదర్శి మాణిక్యాలరావు, రాష్ట్ర డిఎన్ టి, గోరంట్ల శీనివాసురావు, ముఖ్య అతిథులుగా మహిళలు ఈ కార్యక్రమానికి విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో 26 జిల్లాల మేదర సంఘం బంధువులు చిత్తూరు జిల్లా మేదర సంఘం కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నికల అధికారి సీఈఓ రంగయ్య, వీరభద్రయ్య, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. చిత్తూరు జిల్లా మేదర సంఘం అధ్యక్షునిగా పూటుకోట వెంకటరమణ, సెక్రెటరీ జొరిగే అమర్నాథ్,కోశాధికారి గుజిపినేని సుబ్రమణ్యం,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలమనేరు టౌన్ అధ్యక్షులు పోలేపల్లి శీనివాసులు, సెక్రటరీ కంచం రామచంద్ర, వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

### మరొకసారి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన

# శ్రీ లలితా నాట్య కళానికేతన్ గురువులు



ధర్మవరం డిసెంబర్ 28 (మనసులో మాట) పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ రామలాలిత్యా వారు మరోసారి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా గురువులు బాబు బాలాజీ, రామరాళిత్య మాట్లాడుతూ డిసెంబర్ 27 వ తేదీ హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన కూచిపూడి కళావైభవంలో తాము 25 మంది శిష్య బృందంతో పాల్గొని బృందనాట్యం చేయడం జరిగిందన్నారు. దీంతో ఆ సంస్థ వారు నాలుగుసార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను సాధించడం జరిగిందని తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువులు మాట్లాడుతూ రాష్ట్ర, భారత దేశంలోని పలుచోట్ల నాట్యములు ప్రదర్శించి, ఆయా రాష్ట్ర ప్రజల మండలను పొందుతూ మంచి గుర్తింపు పొందడం మా అదృష్టమని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు భారత్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ధర్మవరం పట్టణ ప్రముఖులు, కళాకారులు, బంధుమిత్రులు, అధికార అనధికార ఆఫీసర్లు గురువులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.